




తెలుగు దినపత్రిక

# మన ప్రజాశక్తి

ప్రజాగళమే.. మా కలం

www. ManaPrajasakti.com

తెలంగాణ\ ఆంధ్రప్రదేశ్








నల్గొండ | సోమవారం | 26-1-2026 | ఎడిటర్: మెరుగు. భరత్ కుమార్ | సంపుటి: 1 | సంచిక:133 | పేజీలు: 8 | వెల: రూ.4/-


## నాణ్యమైన తయారీపై
# దృష్టి పెట్టాలి

- మన్ కీ బాత్ లో అనంతపురం ప్రజల జల సంరక్షణ కృషిని ప్రశంసించిన మోదీ
- 10కి పైగా జలాశయాల పునరుద్ధరణ, 7 వేల మొక్కలు నాటారని అభినందన
- దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని కితాబు
- 'మన్ కీ బాత్' లో అనంతపురం గురించి ప్రస్తావించిన ప్రధాని మోదీ




**న్యూఢిల్లీ,జనవరి25,**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ప్రజల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నప్పటికీ, అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జల సంరక్షణలో చూపిస్తున్న చొరవ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కరవుకు చిరునామాగా మారిన ప్రాంతంలో సామూహిక కృషితో మార్పు తీసుకువస్తూ దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. 2026 సంవత్సరంలో తొలిసారిగా జరిగిన 130వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో ప్రధాని మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా చాలా కాలంగా వర్షాభావ పరిస్థితులతో, నీటి కొరతతో అల్లాడుతోందని గుర్తుచేశారు.



## పద్మ శ్రీ' పురస్కారాలు
# ప్రకటించిన కేంద్రం..

- గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పద్మశ్రీ 2026 అవార్డుల ప్రకటన
- దేశవ్యాప్తంగా మొత్తం 45 మందికి పురస్కారాలు
- తెలంగాణ నుంచి మామిడి రామారెడ్డి, శాస్త్రవేత్త తంగరాజ్‌కు పద్మశ్రీ

**హైదరాబాద్,జనవరి25,**
కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక పద్మ పురస్కారాలను ప్రకటించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విడుదల చేసిన ఈ జాబితాలో దేశవ్యాప్తంగా మొత్తం 45 మందిని పద్మశ్రీ అవార్డులకు ఎంపిక చేశారు. వీరిలో ఇద్దరు తెలుగు ప్రముఖులు ఉండటం తెలుగు ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. తెలంగాణకు చెందిన మామిడి రామారెడ్డి, హైదరాబాద్‌లోని సీసీఎంబీ శాస్త్రవేత్త డాక్టర్ కుమారస్వామి తంగరాజ్ ఈ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు.జంతు పోషణ, గ్రామీణ జీవనోపాధి మెరుగుపరచడంలో రామారెడ్డి చేసిన విశేష కృషికి ఈ పురస్కారం దక్కింది. అదేవిధంగా, జన్యు పరిశోధన రంగంలో డాక్టర్ తంగరాజ్ అందించిన సేవలకు గాను కేంద్రం ఆయన్ను పద్మశ్రీతో సత్కరించింది.



## అమెరికాపై
# మంచు దుప్పటి

- అమెరికాను ముంచెత్తిన భారీ మంచు తుఫాను
- 14 కోట్ల మందిపై ప్రభావం.. పలు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ

**జనవరి25**
అమెరికాను ఓ భారీ మంచు తుఫాను (మాన్‌స్టర్ స్టార్మ్) అతలాకుతలం చేస్తోంది. దేశంలోని నైరుతి ప్రాంతంలోని న్యూ మెక్సికో నుంచి ఈశాన్యంలోని న్యూ ఇంగ్లాండ్ వరకు సుమారు 14 కోట్ల మంది ప్రజలపై ఈ తుఫాను ప్రభావం చూపుతోంది. దేశ జనాభాలో ఇది 40 శాతానికి పైగా కావడం గమనార్హం.



## గుజరాత్‌లో
# రోడ్డు ప్రమాదం

- బనస్‌కాంత జిల్లాలో రాంగ్ రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న ట్రక్కు
- ప్రమాదంలో మరో ముగ్గురికి తీవ్ర గాయాలు, పరిస్థితి విషమం

**జనవరి25,**
గుజరాత్‌లోని బనస్‌కాంత జిల్లాలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అమీర్‌గఢ్‌లోని ఇక్బాల్‌గఢ్ జాతీయ రహదారిపై రాంగ్ రూట్‌లో అతివేగంగా దూసుకొచ్చిన ఓ ట్రక్కు, ఎదురుగా వస్తున్న కారును బలంగా ఢీకొట్టింది.

# కెనడాపై 100 శాతం టారిఫ్‌లు...

- చైనాతో వాణిజ్య ఒప్పందం దిశగా ముందుకు వెళ్తే కెనడాపై కఠిన చర్యలు తప్పవన్న ట్రంప్
- కెనడా నుంచి అమెరికా దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 100 శాతం సుంకాలు విధిస్తామని వెల్లడి
- చైనా ఎలక్ట్రిక్ కార్లపై కెనడా విధించిన 100 శాతం సుంకాలను తగ్గించేందుకు అంగీకరించామన్న కార్నీ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా ప్రధాని మార్క్ కార్నీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చైనాతో వాణిజ్య ఒప్పందం దిశగా ముందుకు వెళ్తే కెనడాపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానంగా కెనడా నుంచి అమెరికా దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 100 శాతం సుంకాలు విధిస్తామని స్పష్టం చేశారు. దే సమయంలో కెనడాను చైనా సజీవంగా మింగేస్తుందని, ఆ దేశ జీవన విధానాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని ట్రంప్ మరోసారి వ్యాఖ్యానించారు.కెనడాను ప్రధాని మార్క్ కార్నీ ఒక 'డ్రాప్ ఆఫ్ పోర్ట్'గా (అదనపు సుంకాలను తప్పించుకునే కేంద్రం) భావిస్తే అది తప్పిదమే అవుతుందన్నారు.




## తెలంగాణలో అమల్లోకి కొత్త
# రిజిస్ట్రేషన్ విధానం

- తొలి రోజు 490 వాహనాలకు రిజిస్ట్రేషన్
- కొత్త వ్యక్తిగత వాహనాలకు షోరూంలలోనే శాశ్వత రిజిస్ట్రేషన్
- ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తప్పాయని హర్షం
- వాణిజ్య, పాత వాహనాలకు మాత్రం పాత విధానమే వర్తింపు




**హైదరాబాద్,జనవరి25,**
తెలంగాణలో కొత్త వాహనాల కొనుగోలుదారులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఇకపై వాహన రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖ (ఆర్‌టీఏ) కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాహనం కొనుగోలు చేసిన షోరూంలోనే శాశ్వత రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం శనివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. పౌరులకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు.ఈ కొత్త విధానంలో వాహనం కొనుగోలు చేసిన వెంటనే డీలర్లే సేల్స్ సర్టిఫికేట్ (ఫారం 21), రోడ్ వర్తీనెస్ సర్టిఫికేట్ (ఫారం 22), ఇన్సూరెన్స్, ఇతర పత్రాలను ప్రభుత్వ 'వాహన్' పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. రవాణా శాఖ అధికారులు ఆ వివరాలను పరిశీలించి, వెంటనే పర్మనెంట్ రిజిస్ట్రేషన్ నంబర్‌ను కేటాయిస్తారు. ఆ తర్వాత రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్‌సీ) కార్డు నేరుగా స్పీడ్ పోస్టు ద్వారా యజమాని చిరునామాకు చేరుకుంటుంది. ఈ విధానం ప్రస్తుతం వ్యక్తిగత అవసరాలకు వినియోగించే కార్లు, ద్విచక్ర వాహనాలకు మాత్రమే వర్తిస్తుంది. వాణిజ్య వాహనాలు, పాత వాహనాల రిజిస్ట్రేషన్ బదిలీలకు యథావిధిగా ఆర్‌టీఏ కార్యాలయాలకే వెళ్లాల్సి ఉంటుంది. శనివారం సాయంత్రం 6 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 490 వాహనాల రిజిస్ట్రేషన్ ఈ పద్ధతిలో పూర్తయింది. తొలిరోజు కొన్నిచోట్ల పెట్రోల్ వాహనాల విషయంలో సాంకేతిక సమస్యలు తలెత్తినా, ఎలక్ట్రిక్ వాహనాల రిజిస్ట్రేషన్లు వేగంగా జరిగాయి. ఈ విధానంపై వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## తమిళనాడుకు ఐఎండీ
# హెచ్చరిక

- నైరుతి బంగాళాఖాతంలో అస్థిరత
- తమిళనాడులో రెండ్రోజులు వర్షాలు
- చెన్నై సహా 9 జిల్లాల్లో భారీ వర్షాలు
- హెచ్చరించిన వాతావరణ శాఖ
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జనవరి25,**
తమిళనాడులోని తొమ్మిది జిల్లాల్లో నేడు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. రాబోయే రెండు రోజుల పాటు వాతావరణ పరిస్థితులు అస్థిరంగా ఉంటాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తూర్పు వాతావరణ తరంగం ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తున్నాయని చెన్నై ప్రాంతీయ వాతావరణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. దీని కారణంగా చెంగల్పట్టు, తిరువణ్ణామలై, విల్లుపురం, కళ్లకురిచ్చి, సేలం, నామక్కల్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## సింగరేణి స్కామ్‌లో
# సీఎం సూత్రధారి

- సింగరేణిలో భారీ అవినీతి జరిగిందన్న హరీశ్ రావు
- సీఎం రేవంత్ సూత్రధారని, ఆయన బావమరిది లబ్ధిదారుడని ఆరోపణ
- సైట్ విజిట్ సర్టిఫికెట్ టెండర్లను రద్దు చేసి, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్
- సింగరేణి లాభాలను దాచిపెట్టి కార్మికుల బోనస్ తగ్గించారని విమర్శ
- అవినీతిపై కేంద్రం మౌనం వీడాలని, బీజేపీ-కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయని ఆరోపణ



**హైదరాబాద్,జనవరి25**
సింగరేణి కాలరీస్‌లో భారీ అవినీతి జరిగిందని, దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధనతో జారీ చేసిన టెండర్లన్నింటినీ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ కుంభకోణంపై జ్యుడీషియల్ లేదా సీబీఐ విచారణ జరపాలని కోరారు. ఈ కుంభకోణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని, ఆయన బావమరిది సృజన్ రెడ్డి ప్రధాన లబ్ధిదారుడని హరీశ్ రావు ఆరోపించారు. నైనీ టెండర్‌ను రద్దు చేయడమే ఇందులో తీవ్ర అక్రమాలు జరిగాయనడానికి నిదర్శనమని అన్నారు. సీఎంకు సన్నిహితులైన కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చేందుకే టెండర్ నిబంధనలను మార్చారని విమర్శించారు.జనవరి 2025లో ఎలాంటి సైట్ విజిట్ నిబంధన లేకుండా అంచనా వ్యయం కంటే 7 శాతం తక్కువకు ఖరారైన భూపాలపల్లి పనుల టెండర్లను, మూడు నెలల్లోనే మే 2025లో కొత్త నిబంధనలతో ఎందుకు జారీ చేశారని హరీశ్ రావు ప్రశ్నించారు.

# మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




**- సమాచార హక్కు రక్షణ చట్టం మండల అధ్యక్షుడు మేడి నాగరాజు**

గరిడేపల్లి: జనవరి 25 మన ప్రజాశక్తి

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కాసారి గూడెం గ్రామపరిసరాల్లో రహదారి వెంట చెత్తాచెదారంతో నిండిపోయి ఉండడంతో దానిని చూసి చలించి పోయిన మేడి నాగరాజు సమాచార హక్కు రక్షణ చట్టం మండల అధ్యక్షులు వాటిని శుభ్రంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని , ఎటువంటి జబ్బులు దరిచేరవని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోతే రకరకాల సీజనల్ వ్యాధులు మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ చికెన్ గున్యా లాంటి వైరల్ ఫీవర్ ల బారిన పడవలసి వస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు.

# శాలివాహనాలు రాజకీయంగా ఎదగాలి



మన ప్రజాశక్తి ఆలేరు మండలం జనవరి 25.2026

శాలివాహనాలు (కుమ్మరులు) రాజకీయంగా,సామాజికంగా,ఆర్థికంగా ఎదగాలని సంఘం మండల అధ్యక్షుడు గంగదారి సుదీర్?కుమార్ అన్నారు.ఆదివారం ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో శాలివాహన సంఘం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మర్లు విద్య, వైద్య రంగాల్లో పోటీ పడి ఎదుగుతున్న స్ఫూర్తితో అన్ని రాజకీయ పార్టీల్లో బలమైన శక్తిగా ఎదగాలని అన్నారు. కుమ్మర్ల ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించుకోవాలని అన్నారు. సంఘం ఐక్యంగా ఉంటేనే మన హక్కుల సాధించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు శనిగరం హరీష్, కోశాధికారి కొరుటూరి బిక్షపతి, ఇస్తారి, బాలరాజు, నరసింహులు, ఉపేందర్, సత్తయ్య, సిద్ధులు, శ్రావణ్, రాజు, పరమేష్, సతీష్, సాగర్, గణేష్, భాస్కర్, ఆంజనేయులు, సాయికిరణ్, శ్రీనివాస్, బాలస్వామి, రవి, రవీందర్ సంఘం నాయకులు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూర్యభగవానుడి కళ్యాణం



అడవిదేవులపల్లి/ జనవరి 25( మన ప్రజాశక్తి )

నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం కేంద్రంలో 1135 సంవత్సరంలో చోళ చాళుక్య సామ్రాజ్యంలో స్థాపించిన బౌద్ధమగుళ్లు దేవాలయంలో రథసప్తమి సందర్భంగా సూర్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా సర్పంచ్ కూరాకుల చిన్నరామయ్య కుటుంబ సభ్యులు పద్మశెట్టి కోటేశ్వరరావు నిర్వహణలో ఆ సూర్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రథసప్తమి సందర్భంగా ఆ స్వామివారి కల్యాణ మహోత్సవము అంతంత్య వైభవంగా నిర్మించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమానికి పూర్తి దాతలుగా వ్యవహరిస్తున్న కురాకుల చిన్న రామయ్య మరియు పద్మ శెట్టి కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి గ్రామ పెద్దలకు, భక్తులకు స్వామివారి కృపా కాటక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

## కెనడాలో భారత సంతతికి చెందిన వ్యక్తి హత్య

ఒట్టావా: కెనడాలో భారత సంతతికి చెందిన ఓ వ్యక్తి హత్యకు గురయ్యారు. కెనడాలోని బ్రిటిష్ కొలంబియా ప్రాంతంలో ముఠా ఘర్షణలు తీవ్రమవుతున్న నేపథ్యంలో భారత సంతతికి చెందిన వాంకోవర్ నివాసి దిల్?రాజ్ సింగ్ గిల్(28) గత వారం కెనడాలోని బర్నబీలో కాల్చి చంపబడ్డాడని రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ (ఆర్?సిఎంపి) అధికారులు తెలిపారు. ఈ నెల 22న 3700 కెనడా వే లో కాల్పులు జరిగినట్ల పోలీసులకు సమాచారం అందింది.వారు అక్కడికి చేరుకొనే సరికి అక్కడ ఓ వ్యక్తి రక్తపు మడుగులో పడి ఉన్నట్లు పోలీసులు గమనించి, అతడిని కాపాడేందుకు ప్రయత్నించినప్పటికి ఫలితం లేకుండాపోయింది.

# మాదిగ మఠము పునర్నిర్మాణానికి కృషి -కిన్నెర సిద్ధార్థ

మన ప్రజాశక్తి ఆలేరు మండలం జనవరి 25.2026

మాదిగ మఠం పునర్నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆది రాష్ట్ర జాంబవ ధర్మ సమాజ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెర సిద్ధార్థ,రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఏకు తిరుపతి అన్నారు.ఆదివారం ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో మాదిగ మఠం పున్నర్ నిర్మాణం కోసం మోత్కూర్ ఐలయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదిగ మఠం పునర్ నిర్మాణం మరియు జాంబవ ప్రతిష్టాపన కార్యక్రమాలు మార్చి 6 ,7, 8 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ హాజరవుతున్నారని అన్నారు.ఆది పురుష ధర్మ సమాజం మాదిగ,మాది ఉప కులాల సమగ్ర జ్ఞాన సంపాదనను ఆధ్యాత్మిక మార్గంలో నడిపిస్తూ ఆది పురాణాలు సామాజిక చరిత్రలను అధ్యయనం చేయడం ద్వారా సమాజాన్ని సంఘటితంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుందని తెలిపారు.మాదిగ సమాజం ఆత్మగౌరవం ధైర్యం మానసిక వికాసంతో అభివృద్ధి సాధించే దిశగా ఈ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత ముత్యాలు రావు,కోశాధికారి కప్పర చంద్రశేఖర్ ప్రసాద్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్ల నర్సింగరావు మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సూర్య భగవానుడి ఆలయంలో రథసప్తమి వేడుకలు

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యేబి ఎల్ ఆర్**

అడవిదేవులపల్లి / జనవరి 25 ( మన ప్రజాశక్తి)

రథసప్తమి మహా పర్వదినం సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్రంలోనే అతి ప్రాచీనమైన, మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని అడవిదేవులపల్లి బౌద్ధమగుళ్ల వద్ద వెలసిన శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని దర్శించుకొనిపవిత్ర కృష్ణా నదిలో ప్రాతఃకాలంలో స్నానం ఆచరించి,సూర్యభగవానునికి అర్ఘ్యాన్ని సమర్పించి,శ్రీ సూర్యనారాయణ స్వామి అభిషేక మహోత్సవంలో పాల్గొని సకల జగత్తుకుశక్తి, ఆరోగ్యం, తేజస్సు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలిఅని హృదయపూర్వకంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు బాలు నాయక్ మండల , కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వీరాంజనేయులు కుర్ర రమేష్ దేశ నాయక్ కుర్ర అశోక్ అన్నబోయిన మల్లికార్జున పేర్ల రామంజి మున్నా వెంకటేశ్వర్లు



పచ్చిపాల సైదయ్య పేర్ల రాజలింగం షేక్ బషీర జాజం వినయ్ మరియు గ్రామస్థులు, కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట మండలం మల్లాపురంలో కామ్రేడ్ కళ్ళెం బాలయ్య 11వ వర్ధంతి నిర్వహణ

**- సి.పి.ఐ. ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్**

పీడిత ప్రజల విముక్తి అనేది, దీర్ఘ కాలిక ప్రజా యుద్ధ పంథా లో,నూతన ప్రజాస్వామిక విప్లవం ను పరిపూర్తి చేసినపుడే సాధ్యం అవుతుందని అందుకు సాగిన మహత్తర పోరాటంలో అనేక మంది వీరయోధులు, నాయకులు,కార్యకర్తలు సమిదలయ్యారని, అమరవీరులుగా ప్రజలకు వెలుగునందిస్తున్నారని ఆ వెలుగు జ్యోతులలో కామ్రేడ్ కళ్ళెం బాలయ్య ఒకరని, నిబద్ధత,నిస్వార్థం, నిజాయితీకి ఆయన మారుపేరని,విప్లవం పట్ల దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగాడని సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు.ఆదివారం యాదగిరిగుట్ట మండలం మల్లా పురం లో కామ్రేడ్ కళ్ళెం బాలయ్య 11 వర్ధంతి స్మారక స్థూపం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ మోటే అంజయ్య అధ్యక్షతన జరిగింది.కామ్రేడ్ బాలన్న తో పాటు అమర వీర యోధులందరికి రెండు నిమిషాలు సంతాప సూచకంగా మౌనం పాటించి విప్లవ జోహార్లు తెలిపారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,కేంద్రంలో బీ జే పీ మోడీ ప్రభుత్వం ప్రజల జీవితాలను దుర్భరం చేయడానికి కంకణం కట్టుకున్నదని అన్నారు. ప్రజలు, కార్మికులు,ఉద్యోగులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేయపూనుకున్నదని కార్మికులకు సంబంధించిన 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తెచ్చిందని ఈ చట్టాల అమలుతో ఇక దేశ కార్మిక వర్గం భవిష్యత్ అంధకారమే అవుతుందని,యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, కొట్లాడే హక్కు,సమ్మె హక్కు, సౌకర్యాల కోసం పోరాట హక్కు,వేతనాలను పెంచచమని అడిగే హక్కు ఒకటేమిటి కార్మికుల సర్వ హక్కులు కోల్పోతారని అన్నారు.చికాగో కార్మికుల త్యాగాల వల్ల 8 గంటల పని హక్కును సాదించిపెట్టారని ఇపుడు బీ జే పీ మోడీ తెచ్చిన ఈ నాలుగు లేబర్ కోడ్ ల అమలుతో 12 గంటలు పని చేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు.పీవీ నర్సింహారావు ప్రధాన మంత్రిగా ఉన్న కాలంలో అమలులోకి తెచ్చిన



నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలలో భాగమే మోడీ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లని,వాటి పర్యవసానమే శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ కార్మికులను, క్యాజ్వల్ లేబర్ ను నియమిస్తున్నారని,శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల పేదలకు జీవనోపాధిని కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయ పూనుకున్న మోడీ బీ జే పీ ప్రభుత్వం వికసిత్ భారత్ జీ రామ్ జీ పేరుతో కొత్త పథకాన్ని తెచ్చి రాబోయే కాలంలో ఉపాధి(కరువు పని) పనిని రద్దు చేసి వ్యవసాయ కూలీల బతుకు మీద దెబ్బకొట్టడానికి రంగం సిద్ధం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా సీనియర్ నాయకులు కారింగ్ ల స్వామి,బోయిన కొమురయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కొంగర సాయిరాం,కామ్రేడ్ కళ్లెం బాలన్నా కుమారుడు కళ్లెం శ్రీను,మనవరాలు కళ్ళెం కవిత తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం రామంతాపూర్ డివిజన్‌లో పర్యటన

**- డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 25 మన ప్రజాశక్తి

రామంతాపూర్ డివిజన్ లో పర్యటించిన డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రామంతపూర్ లో ఉత్సాహంగా సాగుతోంది. ఇందులో పాల్గొన్న రామంతపూర్ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమంటూ రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ ప్ర?తి గ?డ?ప?కు వెళ్లి వారికి సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు రామంతాపూర్ వెలుబుచ్చిన ప్రధాన సమస్యలు రామంతాపూర్ చిన్న చెరువు మురికి చెరువుగా మారిందని చెరువులోని మురికి వల్ల దోమలు ఎక్కువగా ఉన్నాయని అండర్ గ్రౌండ్ డేనేజీ మంచినీళ్లు మురికి నీళ్లుగా వస్తున్నాయని ఇవ్వరు పట్టించుకోవడం లేదని తెలిపారు వెంటనే స్పందించిన మహ్మద్ రఫీక్ మాట్లాడుతూ సమస్యలన్నిటిని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందులు పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అధికారులతో చర్చించి సమస్యలన్నిటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా



కృషి చేస్తానని తెలియడం జరిగింది ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి మొహమ్మద్ తోఫిక్ గారు రామంతపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి మొగిలి లింగం గంగపుత్ర భాస్కర్ అంగాల సందీప్ మెట్టు గౌడ్ హరీష్ గౌడ్ టాబ్బుస్సుమ్ బేగం లఘుసాని శ్రీనివాస్ గౌడ్ కేబుల్ అశోక్ నరసింహ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శులు సచిన్ తోట శంకర్



ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ షకీల్ రాజ్ కుమార్ రవి సూరి ఐకాన్ ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి స్వామి శివ సదన్ కుమార్ మమ్మద్ నయీామ్ చోటు బాయ్ శివరాక్ ఎండీ జాంగిర్ ఎన్ ఎస్ యు ఐ సాయి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో
# కాంగ్రెస్ జెండా ఎగరాలి





**48 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి.**
**2,200 కోట్లతో మున్సిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధి పనులు.**
**నల్లగొండను అభివృద్ధి చేసింది నేనే.. చేసేది నేనే.**
**పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా.**
**10ఏళ్లలో బీ=ూ చేసిన అభివృద్ధి శూన్యం.**
**ఆ పార్టీని ప్రజలు ఎప్పుడో బొంద పెట్టారు.**
**రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.**
**నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం.**

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి జనవరి 25.(మన ప్రజాశక్తి)

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు అధిక నిధులు తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేస్తానని రాష్ట్ర రోడ్లు,భవనాలు,గ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పోటీ చేసే పలువురి అభ్యర్థుల పేర్లను మంత్రి ప్రకటించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ లోని 6 వ డివిజన్లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టి 25, 41, 19 డివిజన్ లో నిర్వహించిన కార్యక్రమాలలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే కార్పొరేషన్ ఎన్నికలలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లోని 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. నల్గొండ మున్సిపాలిటీని అభివృద్ధి చేసింది నేనే.. చేసేది నేనే నని మంత్రి స్పష్టం చేశారు.తనను ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ఇక్కడి ప్రజల రుణం తీర్చుకోలేనిదని మంత్రి అన్నారు.పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు.ఆ పార్టీని ప్రజలు ఎప్పుడో బొంద పెట్టారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని తెలిపారు.నల్గొండ మున్సిపాలిటీలో రూ.2,200 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.నల్గొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా చేయడంతో మరింత అభివృద్ధి జరుగుతుంది.అన్ని డివిజన్లోని సమస్యలు లేని కాలనీలుగా తీర్చిదిద్దుతానని తెలిపారు.ఇప్పటికే కోట్లాది రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.అన్ని డివిజన్లలో ప్రతిరోజు తాగునీరు వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి పెద్దపీట వేసిందని అన్నారు.మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.ఇప్పటికే పలుచోట్ల పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు మహిళా సంఘాలకు కేటాయించడం జరిగిందని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలకంటి శ్రీనివాస్, కర్నాటి కరుణాకర్ రెడ్డి, కేసాని వేణుగోపాల్ రెడ్డి, గోగుల గణేష్, లోకేశ్వరి రెడ్డి, కత్తుల వెంకట్ ,విక్రం రెడ్డి, అన్వర్, ఎండి హఫీజ్, అజ్గర్, మేడోజు శ్రీనివాస్, జగాల్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా ఈగ అంజయ్య ఉపాధ్యక్షునిగా బోరంపేట జయకృష్ణ మంద చంద్రశేఖర్ ఎన్నికయ్యారు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 25 మన ప్రజా శక్తి

ఉప్పల్ ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉప్పల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా ఈగ అంజయ్య ముదిరాజ్ ఉపాధ్యక్షునిగా బోరంపేట జయకృష్ణ ముదిరాజ్ మంద శేఖర్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా తలారి వినయ ముదిరాజ్ కోశాధికారిగా ఈగ శేఖర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు సలహాదారులుగా బోరంపేట రమేష్ ముదిరాజ్ మహంకాళి నరసింహ ముదిరాజ్ ఈశ్వరయ్య ముదిరాజ్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా పలువురు నేతలు కొత్త కమిటీ నేతలకు సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం




నేరేడుచర్ల: జనవరి 25 మన ప్రజాశక్తి


లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నూతనంగా నమోదు చేసుకున్న ఓటర్లకు ఆటల పోటీలు మరియు ఓటు అవగాహన కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ,"ప్రతి ఓటరు తన ఓటును బాధ్యతగా వినియోగించుకోవాలి. సమ సమాజ నిర్మాణంలో ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటరు ముఖ్య భూమిక పోషిస్తాడు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలోలయన్స్ క్లబ్ పూర్వాధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు,సీనియర్ సభ్యులు కర్రీ సూర్యనారాయణ రెడ్డి, వల్లూరి శ్రీనివాస్, చిలక రాజు శ్రీను, ఉపాధ్యాయులు మాతంగి. సైదులు,కట్టా వెంకటేశ్వర రావు,పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీలత, కానిస్టేబుల్ వి. ఆనంద్,మెప్మా సిబ్బంది ఉష, నాగలక్ష్మి, కళ్యాణి, సరిత,నూతన ఓటర్లు మేఘన, రమ్య, సంధ్య, శ్రావణి,శేఖర్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ మినీ శిల్పారామంలో సాంస్కృతి కార్యక్రమాలు



**- అలరించిన కూచిపూడి నృత్యం**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 25 మన ప్రజాశక్తి

ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నర్సరావుపేట కి చెందిన న కూచిపూడి నాట్య గురువు త్రిపురసుందరి శిష్య బృందం శ్రీ గణనాధమ్ మూషిక వాహన, ముద్దుగారే యశోద బొమ్మ బొమ్మ త బ్రహ్మాంజలి మహేశ్వరి ఒకపరి కొకపరి కొలువైతవా ఓం సర్వాణి అలువేలుమంగా వైష్ణవి భార్గవి మొదలైన అంశాలను మోక్ష సారిక మోక్షిత జశ్విత హర్షిని పూనమ్ రాగవిక సహస్ర సంయుక క్రిర్థిక వర్షిణి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు

## నాచారం మైనారిటీ గురుకుల పాఠశాలలో ఖాళీలు

**- విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి కార్పొరేటర్ శాంతి శేఖర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 25 మన ప్రజాశక్తి




నాచారం డివిజన్ పరిధిలోని తెలంగాణ మైనారిటీ గురుకుల ఉప్పల్ బాలికల పాఠశాలలో5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వరకు అలాగే 6, 7, 8 తరగతుల బ్యాక్?లాగ్ ఖాళీలకు సంబంధించిన ప్రవేశాల నమోదు పోస్టర్?ను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మైనారిటీ సంఘం నాయకులు తల్లిదండ్రులు పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము మైనారిటీ విద్యార్థినుల కోసం నాణ్యమైన విద్యతో పాటు మంచి భోజనం కూడా పూర్తిగా ఉచితంగా అందిస్తోందని తెలిపారుఈ సదావకాశాన్ని మైనారిటీ తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని తమ పిల్లల భవిష్యత్తును మరింత ఉజ్వలంగా తీర్చిదిద్దాలని కోరార పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా మెరుగైన బోధన అందిస్తున్నామని పేర్కొన్నారు.

## ముచ్చర్లపల్లిలో విషాదం.. ముగ్గురు చిన్నారుల మృతి

కల్వకుర్తి: నాగర్?కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. వ్యవసాయ పొలంలోని నీటి కుంటలో మునిగి ముగ్గురు చిన్నారులు దుర్మరణం పాలయ్యారు. గ్రామానికి చెందిన మధు సిరి(14), శ్రీమాన్య(12) రంగారెడ్డి జిల్లా రావిర్యాలకు చెందిన స్నేహ(17) ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాదులో నివసిస్తున్న వీరు సెలవుల నిమిత్తం గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా ఈతకు వెళ్లి నీటి కుంట లోతు అంచనా వేయలేక మునిగి మృతి చెందినట్లు సమాచారం. ఈ సంఘటనతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## జోషి స్కూల్ స్పోర్ట్స్ అండ్ అన్యువల్ డే

**- ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 25 మన ప్రజాశక్తి




చిల్కానగర్ డివిజన్లోని జోషి విద్యానికేతన్ ఎస్ ఎస్ సి/ సి బి ఎస్ సి స్కూల్ వారు ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ అండ్ అన్యువల్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ విచ్చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు ప్రారంభించారు అనంతరం కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జగదీష్ జోషి అరవింద జోషి చాలా కష్టపడే తత్వం ఉన్న వ్యక్తులని వారి విజయానికి వారు చేసే కృషి అని వారి అభినందిస్తూ తన నియోజకవర్గంలో ఎవరికీ ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాలని ముఖ్యంగా ఎంబిబిఎస్ గవర్నమెంట్ సీటు వచ్చిన వారందరికీ ప్రతి విద్యార్థికి తన ట్రస్టు ద్వారా సొంత నిధులతో చదువుపిస్తున్నానని "ర్యాంకు మీది ఫీజు నాది"అన్న ఒక గొప్ప కాన్సెప్ట్ తో పిల్లలకు ఆర్థికంగా సాయం చేయాలన్న గొప్ప ఉద్దేశంతో ముందుకు సాగుతున్నామని మీరందరూ కూడా బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని అన్నారు కార్యక్రమంలో ఎం ఈ ఓ రామారావు ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ ముదిరాజ్ జోషి విద్యానికేతన్ పిల్లల పేరెంట్స్ మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# 12న సమ్మె బాటలో బీమా ఉద్యోగులు



ఎల్ఐసిలో పెట్టుబడుల ఉపసంహరణను నిరసిస్తూ, తక్షణం సిబ్బంది నియామకాలు చేపట్టాలని, ఉద్యోగులందరికీ గ్యారంటీ పింఛను సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు కలిసి ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) సమరశీలంగా పాల్గొనబోతోంది. కేంద్ర కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలు చేయడానికి ముందుకు వెళ్తున్న తీరు అభ్యంతరకరం. ఈ విషయమై నవంబర్ 26, 2025న భోజన విరామ సమయంలో దేశవ్యాప్తంగా బీమా ఉద్యోగులు భారీ నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్నారు.లేబర్ కోడ్స్‌ను 'ప్రోగ్రెసివ్' అని, 'మోడర్న్' అని గోదీ మీడియా ఎంతగా దంకా బజాయించినా, అవి కార్పొరేట్ ప్రయోజనాలకు అంట కాగుతున్నాయనే విషయం దాగేది కాదు. ఈ లేబర్ కోడ్స్ 'ఈజ్ ఆఫ్ లివింగ్' కోసం కాకుండా 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కోసం ఉద్దేశించాయన్నది బహిరంగ రహస్యం. ఇప్పటిదాకా ఉన్న కార్మిక చట్టాలు కార్మికులకు, ఉద్యోగులకు ఎంతో కొంత రక్షణ ఇచ్చాయి.పాలసీదారుల సంక్షేమమే ధ్యేయంగా 1956 నుండి పనిచేయబట్టే ,అంతై ఇంతై వటుడింతింతైనట్లు ఎల్ఐసి నేడు 57 లక్షల కోట్ల రూపాయల మేర ఆస్తులున్న సంస్థగా ఎదిగింది. 27 కోట్ల మంది పాలసీదారులకు సేవలు అందిస్తూ, 140 కోట్ల మంది భారతీయుల ఆదరణ చూరగొన్నది. ప్రైవేటు బీమా కంపెనీల అనైతిక పోటీని 25 ఏళ్ల నుండీ తట్టుకుని 63 శాతం వాటాతో మార్కెట్ లీడర్‌గా అప్రతిహత జైత్రయాత్ర కొనసాగిస్తున్నది. గత పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదించిన బీమా చట్ట సవరణ బిల్లు 2025 ప్రకారం ఈ రంగంలో విదేశీ పెట్టుబడులను 74% నుంచి 100%కి పెంచారు. ఇప్పుడు ఎల్ఐసిలో మరిన్ని ప్రభుత్వ వాటాల విక్రయం చేయాలని ,సంస్థను ముక్కలు చేయాలన్న విపరీత ప్రతిపాదనలు, ప్రభుత్వ సాధారణ బీమా కంపెనీల ప్రయివేటీకరణ డిమాండ్లు ముందుకు వస్తున్నాయి. స్విస్ రే సర్వే నివేదిక ప్రకారం ఇండియాలో ఇన్సూరెన్స్ ప్రీమియంలు 2026-2030 మధ్య 6.9% పెరగనున్నాయి. దీంతో దేశీయ బీమాపై దాడులు అధికమయ్యాయి.ఎల్ఐసిలో ఐపిఓ పేరుతో ఇప్పటికే 3.5% ప్రభుత్వ వాటాలు అమ్మి రూ 21,000 కోట్లు తన ఖాతాలో వేసుకున్న ప్రభుత్వం, మళ్లీ ఎఫ్‌పిఓ పేరుతో మళ్లీ వాటాలు అమ్మాలని ప్రయత్నిస్తోంది. దీంతో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించినట్లే. ప్రభుత్వ బ్యాంకుల్లో 49% విదేశీ పెట్టుబడులకు ఆటంకంగా ఉన్న నిబంధనలను తొలగించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ సాధారణ బీమా కంపెనీల ప్రయివేటీకరణకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ రంగాన్ని కాపాడుకోవడానికి పోరాటాలే శరణ్యమని బీమా ఉద్యోగులు భావిస్తున్నారు.2005లో ఐడిబిఐ బ్యాంక్ ప్రభుత్వ బ్యాంక్‌గా మారినప్పటికీ నిర్వహణా లోపాల కారణంగా ఇబ్బందుల్లో పడింది. 2017లో ఆర్బీఐడ ఈ బ్యాంక్ కార్యకలాపాలపై కొన్ని పరిమితులు విధించింది. ఏడేళ్ల క్రితం.. ఎల్ఐసి ఈ బ్యాంక్‌లో 51% వాటాను కొనుగోలు చేసినప్పుడు, అప్పుల్లో కూరుకుపోయిన బ్యాంకును ఎలా కొనుగోలు చేస్తుందనే దానిపై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే ఎల్ఐసిడబ్యాంక్ యాజమాన్యాన్ని స్వాధీనం చేసుకున్న తర్వాతడ ఐడిబిఐ బ్యాంక్ గత మూడేళ్లలో రూ. 30 వేల కోట్ల నిర్వహణ లాభాన్ని నమోదు చేసింది. ఎనిమిదేళ్ల క్రితం వేల కోట్ల నష్టాలను చవిచూసిన ఐడిబిఐ తిరిగి లాభాల బాటలోకి రావడమే గాక నేడు రూ. నాలుగు లక్షల కోట్ల నిల్వ ఉంది. అనేక లిస్టెడ్ కంపెనీలు, ప్రైవేట్ బ్యాంకులు పేక మేడల్లా కుప్పకూలిపోతున్నప్పుడు, ఎల్ఐసి మంచి నిర్వహణ పద్ధతుల ద్వారా లాభదాయక సంస్థగా మార్చగలిగింది. అయితే కేంద్ర ప్రభుత్వం ఐడిబిఐలో 66%మేరకు పెట్టుబడుల ఉపసంహరణ చేయడానికి వేగవంతంగా చర్యలు తీసుకుంటోంది. ఐడిబిఐ అద్భుతమైన పురోగతి సాధిస్తున్న ప్రస్తుత తరుణంలో, దాన్ని పూర్తిగా ప్రయివేటు పరం చేయవలసిన అవసరం ఏమిటి ? దీన్ని ఎల్ఐసి ఉద్యోగులతో పాటు ఐడిబిఐలోని అన్ని తరగతుల ఉద్యోగులు, అధికారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.ఎల్ఐసిలో వ్యాపారం పెరిగినా, సిబ్బంది నియామకాలు చేపట్టడంలో విపరీతమైన జాప్యం జరుగుతోంది. మార్చి 31, 2017 నాటికి సంస్థలో 57,441 తరగతి 3,4 తరగతుల ఉద్యోగులుంటే.. డిసెంబర్,2024 నాటికి ఆ సంఖ్య 42,632కి పడిపోయింది. అంటే 7 ఏళ్లలో దాదాపు 15 వేల మంది 3,4 తరగతుల ఉద్యోగులు తగ్గిపోయారు. వచ్చే కొన్నేళ్లలో వీరి సంఖ్య ఇంకా భారీగా తగ్గిపోయే అవకాశం ఉంది. కనుక తక్షణం నియామకాలు చేపట్టాలి. అప్పుడే సంస్థ, పాలసీ హోల్డర్ల ప్రయోజనాలు పరిరక్షించబడతాయి. యాజమాన్యం ఎల్ఐసి లో పారిశ్రామిక ప్రజాస్వామ్యాన్ని అమలు చేయట్లేదు. యూనియన్లను గుర్తించట్లేదు. ఉమ్మడి బేరసారాల హక్కుని నిరాకరిస్తున్నారు. ఎల్ఐసి సంస్థ తమ సైద్ధాంతిక నిబద్ధతకు చిహ్నంగా భావిస్తూ, సంస్థ ఆవిర్భావం నుండి ఇప్పటిదాకా ఎల్ఐసి అభివద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఏఐఐఈఏకు గుర్తింపు నిరాకరిస్తున్నారు. గత వేతన చర్చల సందర్భంగా, ఉద్యోగ విరమణ చేసిన నాయకులను యాజమాన్యం చర్చలకు నిరాకరించడం ఉద్యోగుల్లో తీవ్ర అసంతప్తికి కారణమైంది. లేబర్ కోడ్స్ అమలైతే.. ఇలాంటి కార్మిక వ్యతిరేక ధోరణులు మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఇప్పటికే ఉద్యోగ సంఘాలతో, బీమా రంగ సమస్యలపై యాజమాన్యం సంస్థాగత చర్చలు జరపడం లేదు. ఏప్రిల్ 1,2010 తరువాత ఎల్ఐసిలో చేరిన ఉద్యోగులకు నూతన పింఛను పేరుతో, సామాజిక భద్రతను ,గ్యారెంటీ పింఛను దూరం చేశారు.1996 నియామక నోటిఫికేషన్ ప్రకారం ఎల్ఐసిలో చేరిన ఉద్యోగులకు, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఎంఎస్ 57 అనుసరించి 1995 గ్యారంటీ పింఛను పథకం వర్తింప చేయట్లేదు. 57 లక్షల కోట్ల రూపాయల ఆస్తులు కలిగిన ఎల్ఐసి బోర్డ్‌కు నామమాత్రంగా స్వయం ప్రతిపత్తి ఉంది. న్యాయ వివాదాల సాకుతో ఎల్ఐసి పెన్షనర్లకు అప్డేషన్ నిరాకరిస్తున్నారు. ఎల్ఐసిలో పనిచేస్తున్న టెంపరరీ, బదిలీ, దైనందిన పద్ధతుల్లో పనిచేసే ఉద్యోగులకు, సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా సమాన పనికి సమాన జీతాలివ్వట్లేదు. ఎల్ఐసిలో క్లాస్-4 నియామకాలు జరపడం లేదు ఆర్థిక, సామాజిక రంగాల్లో ప్రభుత్వ పెట్టుబడులు పెరిగి, ప్రజల కొనుగోలు శక్తి పెరిగితేనే ఎల్ఐసి వంటి ఆర్థిక సంస్థల వ్యాపారం మరింత పెరుగుతుంది. 49% పైబడి ఏజెంట్లు గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎల్ఐసి లో మరింతగా ప్రీమియం ఆదాయం పెరగాలంటే, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. అందుకోసం కేంద్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్న అంశాలను ప్రభుత్వం అమలు చేయట్లేదు.విశాల కార్మిక పోరాటాల్లో పాల్గొంటేనే ప్రభుత్వ బీమా రంగాన్ని పరిరక్షించుకోగలమని ఇటీవల అమరులైన బీమా రంగ ఉద్యమ ఆవిర్భావ నాయకులు చంద్రశేఖర్ బోస్ మాటల స్ఫూర్తితో, ఎల్ఐసి ఉద్యోగులు ఐక్య సంఘటనతో కలిసి ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొనబోతున్నారు.

# క్లిష్టమైన విపుల్ శస్త్రచికిత్స ద్వారా రోగి ప్రాణాలను కాపాడిన యశోదా వైద్య బృందం







నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జనవరి 25. (మన ప్రజాశక్తి)

క్లిష్టమైన విపుల్ శస్త్ర చికిత్స ద్వారా హైదరాబాదులోని మలక్పేట యశోద ఆసుపత్రిలో రోగి ప్రాణాలను కాపాడినట్లు యశోద హాస్పిటల్ వైద్య బృందం తెలియజేసింది. ఆదివారం జిల్లా కేంద్రంలోని మనోరమ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ వెంకటేష్ శ్రీపతి మాట్లాడుతూ శాస్త్ర చికిత్స కు సంబంధించిన వివరాలను తెలియజేశారు. జిల్లాలోని షాపల్లికి చెందిన ఉపేందర్ అనే వ్యక్తికి ఇమేజింగ్ , ప్యాంక్రియా సిస్ వల్ల తల భాగంలో గడ్డ ఏర్పడి విత్తనాలం ఒత్తిడికి గురై పిత్తరసం ఆగిపోయినట్లు తెలిపారు దీనివల్ల అబ్స్ట్రాక్టివ్ జాండీస్ ఏర్పడి రోగికి టైప్ 2 డయాబెటిస్ హైపర్ టెన్షన్ స్వాత శ్వాస సంబంధించిన సమస్యలు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో గ్యాస్ట్రోఎంటరాలజీ , అంకాలజీ, అనస్తీసియా వైద్య బృందం ఒక నిర్ధారణకు వచ్చి ఇందుకుగాను విపుల్ శస్త్ర చికిత్స మార్గమని భావించి రోగి ప్రాణాలను కాపాడేందుకు అణస్తీసియా ఇచ్చి ప్యాంక్రియా టికోడ్యూడే నెక్టమి నిర్వహించి క్లిష్టమైన పరిస్థితిలో శస్త్ర చికిత్స చేసి తల భాగంలో ఉన్న గడ్డతోపాటు పిత్తనాలను తొలగించినట్లు పేర్కొన్నారు. సాధారణంగా ప్యాంక్రియాస్ (అగ్నాశయం) సంబంధిత వ్యాధులు ప్రారంభ దశలో ఎక్కువగా లక్షణాలు చూపించకపోయినా, కీలక అవయవాలను ప్రభావితం చేసినప్పుడు అకస్మాత్తుగా ప్రాణాపాయ స్థితికి దారి తీస్తాయన్నారు. ముఖ్యంగా ప్యాంక్రియాస్ తల భాగంలో ఏర్పడే గడ్డ లేదా కణితి, కాలేయం నుంచి పిత్తరసం ప్రవహించే నాళాన్ని అడ్డుకోవడం వల్ల అబ్ స్ట్రక్టివ్ జాండీస్ ఏర్పడుతుందని తెలిపారు. ఈ పరిస్థితిని సకాలంలో గుర్తించి చికిత్స చేయకపోతే తీవ్రమైన ఇన్ఫెక్షన్లు, అవయవ వైఫల్యం, కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టం కూడా సంభవించే అవకాశం ఉంటుందఅఱ అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో తొందరగా నిర్ధారణ, ఆధునిక ఇమేజింగ్ పరీక్షలు సమయానికి జరిగే క్లిష్టతరమైన శస్త్రచికిత్సే ప్రాణాలను కాపాడ గలగడమే మార్గమని, ఇలాంటి అత్యంత క్లిష్టమైన మరియు అధిక ప్రమాద స్థితిలో, యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్?పేట్ వైద్యులు ఒక మధ్య వయస్కుడైన రోగి ప్రాణాలను విపుల్ ప్యాంక్రియాటికోడ్యూడెనెక్టమీ అనే అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా కాపాడినట్లు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి , ముందే ఉన్న ఇతర వ్యాధులను దృష్టిలో ఉంచుకుని ఐసీయూలో ఉంచి సన్నిహిత పర్యవేక్షణ చేస్తున్న సందర్భంలో శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తడంతో వెంటిలేటర్ సహాయం, ఆక్సిజన్ థెరపీ, యాంటీబయోటిక్స్, నొప్పి నివారణ, పోషకాహార సహాయం , నిరంతర క్రిటికల్ కేర్ అందించినట్లు తెలిపారు . ఈ సమావేశంలో ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర, ఎ. వాసుకిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి స్కామ్‌లో సీఎం రేవంత్ సూత్రధారి: హరీశ్ రావు సంచలన ఆరోపణలు

**సింగరేణిలో భారీ అవినీతి జరిగిందన్న హరీశ్ రావు**

**సీఎం రేవంత్ సూత్రధారని, ఆయన బావమరిది లబ్ధిదారుడని ఆరోపణ**

**సైట్ విజిట్ సర్టిఫికెట్ టెండర్లను రద్దు చేసి, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్**

**సింగరేణి లాభాలను దాచిపెట్టి కార్మికుల బోనస్ తగ్గించారని విమర్శ**

**అవినీతిపై కేంద్రం మౌనం వీడాలని, బీజేపీ-కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయని ఆరోపణ**



సింగరేణి కాలరీస్‌లో భారీ అవినీతి జరిగిందని, దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధనతో జారీ చేసిన టెండర్లన్నింటినీ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ కుంభకోణంపై జ్యుడీషియల్ లేదా సీబీఐ విచారణ జరపాలని కోరారు.ఈ కుంభకోణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని, ఆయన బావమరిది సృజన్ రెడ్డి ప్రధాన లబ్ధిదారుడని హరీశ్ రావు ఆరోపించారు. నైనీ టెండర్‌ను రద్దు చేయడమే ఇందులో తీవ్ర అక్రమాలు జరిగాయనడానికి నిదర్శనమని అన్నారు. సీఎంకు సన్నిహితులైన కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చేందుకే టెండర్ నిబంధనలను మార్చారని విమర్శించారు.జనవరి 2025లో ఎలాంటి సైట్ విజిట్ నిబంధన లేకుండా అంచనా వ్యయం కంటే 7 శాతం తక్కువకు ఖరారైన భూపాలపల్లి పనుల టెండర్లను, మూడు నెలల్లోనే మే 2025లో కొత్త నిబంధనలతో ఎందుకు జారీ చేశారని హరీశ్ రావు ప్రశ్నించారు. ఈ మార్పుల వల్ల పోటీ తగ్గి, సీఎం బంధువుకు చెందిన కంపెనీకి అంచనా కంటే ఎక్కువ ధరకు పనులు అప్పగించారని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానంతో మొదటి లబ్ధి పొందింది సృజన్ రెడ్డికి చెందిన 'శోధా కన్‌స్ట్రక్షన్స్' అని ఆయన పేర్కొన్నారు.అవినీతిపై సూటిగా సమాధానం చెప్పకుండా, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంబంధం లేని పత్రాలు చూపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు. కుంభకోణానికి బాధ్యులెవరు, ఎంత నష్టం వాటిల్లింది, ఎవరు లబ్ధి పొందారనే మూడు ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. సింగరేణికి వచ్చిన సుమారు రూ. 6,900 కోట్ల లాభాలను కాంగ్రెస్ ప్రభుత్వం దాచిపెట్టి, కార్మికుల బోనస్‌ను తగ్గించిందని కూడా ఆయన ఆరోపించారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఈ అవినీతిపై మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోందని, సింగరేణిని ప్రైవేటీకరించేందుకు కాంగ్రెస్, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు.

# సిక్కు తలపాగా ధరించిన పవన్ కల్యాణ్..

**మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్?తో కలిసి నాందేడ్ గురుద్వారాను సందర్శించిన పవన్ కల్యాణ్**

**గురు గోవింద్ సింగ్ సమాధి మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు, చాదర్ సమర్పణ**

**పవన్ కల్యాణ్?ను ఘనంగా సత్కరించిన గురుద్వారా కమిటీ**

**గురు తేగ్ బహదూర్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి**

**ఆయన త్యాగం తరతరాలకు స్ఫూర్తినిస్తుందన్న పవన్ కల్యాణ్**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం మహారాష్ట్రలోని ప్రఖ్యాత నాందేడ్ తఖ్త్ సచ్ ఖండ్ గురుద్వారాను సందర్శించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్?తో కలిసి ఆయన ఈ పర్యటనలో పాల్గొన్నారు. సిక్కుల పదో గురువు గురు గోవింద్ సింగ్ సమాధి మందిరంలో ఇరువురు నేతలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పవిత్ర చాదర్?ను సమర్పించారు.గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొనేందుకు నాందేడ్ వచ్చిన పవన్ కల్యాణ్, మధ్యాహ్నం సచ్ ఖండ్ గురుద్వారాకు చేరుకున్నారు. గురుద్వారా ఛైర్మన్ డాక్టర్ విజయ్ సత్పాల్ సింగ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా గురుద్వారా ప్రముఖులు పవన్ కల్యాణ్?కు సంప్రదాయ సిక్కు తలపాగాను అలంకరించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి ఫడ్నవిస్?తో కలిసి ప్రధాన మందిరంలోకి ప్రవేశించారు. గురు గోవింద్ సింగ్ సమాధి వద్ద ప్రార్థనలు చేసి, చాదర్ సమర్పించారు. గురుద్వారా గ్రంథీలు పవిత్ర వస్త్రంతో పవన్ కల్యాణ్, ఫడ్నవిస్?లను ఆశీర్వదించారు.



దర్శనం అనంతరం గురుద్వారా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ డొనేషన్ మెషీన్?ను వారు ప్రారంభించారు.అంతకుముందు, తొలిసారి గురుద్వారాకు విచ్చేసిన పవన్ కల్యాణ్?ను సిక్కు మత పెద్దలు ఘనంగా సత్కరించారు. గురుద్వారా జ్ఞాపికతో పాటు, సిక్కులు పవిత్రంగా భావించే కిర్పాన్?ను బహుకరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... "గురు తేగ్ బహదూర్ సింగ్ దేశం మొత్తానికి స్ఫూర్తిప్రదాత. ఆయన చేసిన త్యాగం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. అలాంటి మహనీయుడి షాహిదీ సమాగమంలో పాల్గొనడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను" అని తెలిపారు. సిక్కుల ఐదు అత్యున్నత పీఠాల్లో ఒకటైన ఈ గురుద్వారా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# తెలంగాణ రాష్ట్ర మరియు నల్ల బెల్లి మండల ప్రజలకు ముందస్తు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



నల్లబెల్లి జనవరి 25

నల్లబెల్లి: మండలంలో 26/01/2026 రోజున 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం ముందు ఉదయం 8:30 నిమిషాలకు(పెద్దన్న ఇంటి ముందు)జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమము గలదు కావున ఇట్టి కార్యక్రమానికి నల్లబెల్లి మండలంలోని బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, యువజన సంఘాల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భానోతు సారంగపని గారు కోరారు

# సూర్య భగవానునికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు. ఘనంగా రథసప్తమి పర్వదిన వేడుకలు



నల్లబెల్లి జనవరి 25

నల్లబెల్లి: మండలంలోని అన్ని గ్రామాలలో రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి వేకువజాము నుండే శివకేశవ ఆలయాలకు భక్తులు పోటెత్తారు గ్రామాలలో రంగవల్లులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాలనీలో మధ్యాహ్నం వేళ (చిత్రన్నం) పెరుగన్నం అనేకరకాల పళ్ళతో సూర్య భగవానునికి ప్రసాదంగా నివేదించారు అనంతరం సూర్య భగవానుని ఆకారంలో వాకిళ్లలో రంగవల్లులను తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని ఒకరికి ఒకరు పసుపు కుంకుమ పండ్లు వాయినంగా ఇచ్చుకున్నారు. మొత్తంగా ఆదివారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి

# తెలంగాణ ప్రభుత్వం పీర్సీని వెంటనే అమలు చేయాలి




**- జె యాకయ్య TSUTF రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్.**

భువనగిరి జనవరి 25/

పి ఆర్సీ కమిటీ వేసి రెండున్నరు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ కమిటీ నివేదిక తెప్పించికొని ప్రభుత్వం అమలు చేయకపోవడం సరైన విధానం కాదని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే అమలు చేయాలనీ ఆదివారం భువనగిరిలోనే గోపి విజ్ఞాన కేంద్రంలో జరిగిన టీఎస్ యుటిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొనిన టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ జె యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జి వో 25 ను సవరించిన తర్వాతనే రేషనైజేషన్ అమలు చేయాలని, బిల్లుల బకాయిలను వెంటనే చెల్లించాలని, డి ఏ బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, ఉపాధ్యక్షులు కే మమత కోశాధికారి బి ముత్యాలు, జిల్లా కార్యదర్శులు డి స్వామి, పి వెంకటరెడ్డి కె రవికుమార్, జివి రమణారావు , కెబివి మేరీ, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా అభివృద్ధి కీ కృషి చేస్తా

**- కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భువనగిరి జనవరి 25/



భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సీసీ రోడ్ పనులు వెంటనే ప్రారంభించలి అని అధికారులు ఆదేశాల జారీ చేసారు ఈ సందర్భంగా మైనారిటీ సోదరులు ఎం ఎల్ ఏ గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రంధాలయం సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ ఇక్బాల్ చౌదరి మజర్ అభిద్ అలీ లాయక్ అహ్మద్ సిరాజ్ ఆజాజ్ ఫార్రోక్ తదితరులు పాల్గున్నారు

# పోచంపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో సిపిఎం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**

భువనగిరి జనవరి 25/




పోచంపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో సిపిఎం పార్టీ అభ్యర్థులు ఉంటున్నాని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులనే గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం పోచంపల్లి సిపిఎం కార్యాలయంలో సిపిఎం మున్సిపల్ పట్టణ జనరల్ బాడీ సమావేశం పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ పోచంపల్లి మున్సిపల్ పట్టణంలో బలంగా ఉన్న నాలుగు స్థానాలలో కౌన్సిలర్ గా సిపిఎం పార్టీ తరఫున పోటీ చేయనున్నట్లు వారు తెలిపారు. మున్సిపల్ పట్టణం ఏర్పడిన నాటినుండి పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో స్వార్థ రాజకీయ ప్రయోజనాలకోసం కోసం ప్రజల సమస్యల మీద ఎలాంటి అవగాహన లేనివారు డబ్బు దస్కంతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్న వారికి తగిన గుణపాఠము చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ పట్టణంలో నిషేధిత జాబిత (పిఓబి) ద్వారా తొలగించిన ఇండ్లను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేసినారు. ఇది పాలకుల నిర్లక్ష్యానికే నిదర్శనమని గత 40నుండి 50 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న ఇండ్లను ఈ జాబితాలో చేర్చడం ఏమిటని ఇది పాలకుల అవివేక మని అన్నారు. ఇప్పటికైనా తొలగించిన ఇండ్లను క్రమబద్ధీకరించాలని కోరారు. పోచంపల్లి మున్సిపల్ పట్టణంగా ఏర్పడ్డ తర్వాత గత పాలకులు పట్టణంలోని అన్ని వార్డులలో రోడ్లు, తాగునీటి సరఫరా, పారిశుద్ధం వంటి ప్రాథమిక సమస్యలను కూడా సరిగా పరిష్కారం చేయలేకపోయారని విమర్శించారు. పట్టణంలో నివసిస్తున్న అనేకమంది పేదలకు నేటికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రధానంగా పట్టణంలో ఉన్న చేనేత కార్మికులు మరియు వివిధ సంఘటిత, అసంఘటిత కార్మికులు కూడా తమ నివాస ప్రాంతాల్లో ఉన్న మౌలిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారం కోసం రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే ముందుండి పోరాడి పరిష్కరిస్తారని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మండల పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు గూడూరు రాంరెడ్డి, బుగ్గ లక్ష్మయ్య, భేతి కమలమ్మ, పొన్నమోని కృష్ణ, సభ్యులు వెంకటరెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జంగంపల్లిలో జై భీమ్ మహిళా సేవా సంఘం మీటింగ్ సఫలీకృతం...



యాదాద్రి భువనగిరి న్యూస్ జనవరి 25/యాదగిరిగుట్ట మండలం, జంగంపల్లి గ్రామం - 25 జనవరి 2026:జంగంపల్లి గ్రామంలో జై భీమ్ మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం (25-01-2026) సంఘం మీటింగ్ విజయవంతంగా జరిగింది. మొత్తం 28 మంది సభ్యులు కలిగిన ఈ సంఘం ఆర్థిక లావాదేవీలు సభ్యుల ముందు ప్రకటించడం జరిగింది.సంఘం ఆర్థిక వివరాలు:మొత్తం టర్నోవర్: ?50,000ఈరోజు పొదుపు వసూళ్లు: ?5,400అప్పుల వసూళ్లు: ?28,500వడ్డీ వసూళు ్లు: ?460గౌరవ వేతనం: ?540మొత్తం వసూళ్లు: ?34,900ఈ రోజు 19 మంది సభ్యులకు మొత్తం ?33,664 అప్పులు పంపిణీ చేయడం జరిగింది.మీటింగ్?లో తీసుకున్న ముఖ్య తీర్మానాలు:రేపు 26 జనవరి 2026న 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని, డా. బీ.ఆర్. అంబేడ్కర్ ఫోటో ఏర్పాటు చేయాలని తీర్మానం.వచ్చే నెల నుండి ప్రతి సభ్యురాలు నెలవారీ పొదుపుగా ?200 చొప్పున కట్టాలని నిర్ణయం.గ్రామంలో డా. బీ.ఆర్. అంబేడ్కర్ విగ్రహాన్ని ఏప్రిల్ 14వ తేదీ వరకు ఏర్పాటు చేయాలని తీర్మానం.వచ్చే నెలలో సంఘానికి నూతన కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యురాళ్లు పారు నంది సుభద్ర, పారు నంది నాగమ్మ, కొండ మడుగు భాగ్య, నూతన వార్డు మెంబర్ రాజేశ్వరి, కర్రె సత్యమ్మ, పారు నంది నీలమ్మ, పల్లెరుల ఎల్లమ్మ, సున్నం విజయ, సత్యమ్మ, పారు నంది కిష్టమ్మ, పారు నంది లక్ష్మి, పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే జై భీమ్ సేవా సంఘం వ్యవస్థాపకులు మాంధాల స్వామి గారు హాజరై కార్యక్రమాన్ని దిశానిర్దేశం చేశారు.సంఘం సభ్యురాళ్లు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా ఈ మీటింగ్ మరో ముందడుగుగా నిలిచింది.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

వలిగొండ/ జనవరి 25



గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పర్చడం కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 10 లక్షల రూపాయలతో మంజూరు అయిన మహిళా సంఘ భవన నిర్మాణపనులు,మండల పరిధిలోని మాందాపురం గ్రమంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పతకంలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయంతి భవనం ప్రారంభం, 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సంఘ భవన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి గ్రామాలను అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు సంవత్సరాలలో గ్రామాలను అన్నివిధాలుగా అభివృద్ధి పరుస్తు, పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి స్థల దాత సోలిపురం ఉపేందర్ రెడ్డి, సర్పంచ్ లు కుంభం వెంకట పాపి రెడ్డి, దంతురి యాదమ్మ, నాయకులు పాశం సత్తి రెడ్డి, చెరుకు శివ్వయ్య, బొల్ల శ్రీను, వంగాల అశోక్, బత్తిని సహదేవ, సోలిపురం సాగర్ రెడ్డి, కుసంగి రాములు, సోలిపురం వెంకట్ రెడ్డి, భూపాల్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# సంగెంలో ఉచిత వైద్య శిబిరం

వలిగొండ/ జనవరి 25



మండల పరిధిలోని సంగెశీ గ్రామంలొ ఆదివారంభువనగిరికి చెందిన ఆర్కే ఆసుపత్రి మరియు చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలొ సుమారుగా 200 మందికి బిపి, షుగర్, న్యూరోపతి, బిఎండి ఉచితంగా పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ఉచితంగా పంపిణి చేశారు.వివిధ రోగాల నివారణకు తీసుకొని వలసిన జాగ్రత్తల పై వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాడూరి లలిత లింగస్వామి, ఉప సర్పంచ్ పొట్ట శ్రీను, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులుగా మారం జగదీశ్వర్ ఏకగ్రీవ ఎన్నిక



**- కార్యవర్గ సభ్యులుగా ఎస్ఎం హుస్సేనీ ముజీభ్, కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్ లు ఎన్నిక**

హైదరాబాద్, జనవరి 25:

అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య 18వ జాతీయ సమావేశాలు మహారాష్ట్ర లోనీ షిరిడీలో జనవరి 23 నుండి 26 వరకు భారతదేశ వ్యాప్తంగా ఉన్న 28 రాష్ట్రాల ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా దేశవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చర్చించి వాటి పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని చెప్పి తీర్మానించడం జరిగింది. ఈ సమావేశాలకు జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ సుభాష్ లాంబ, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏ శ్రీ కుమార్ నేతృత్వంలో జరగగా తదుపరి జరిగిన ఎన్నికలలో తెలంగాణ ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ను జాతీయ ఉపాధ్యక్షులుగా, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుసేని ముజీబ్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, జాతీయ కార్య వర్గ సభ్యులుగా మరియు రాష్ట్ర కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్ లను జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుండి నలుగురికి జాతీయ కార్యవర్గంలో స్థానం కల్పించినందుకు జాతీయ అధ్యక్ష కార్యదర్శులకు కార్యవర్గ సభ్యులకు తెలంగాణ ఉద్యమ సంఘం పక్షాన ఉద్యమ అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మారం జగదీశ్వర్, ముజీబ్, కస్తూరి వెంకట్, సత్యనారాయణ గౌడ్ లు ఒక పత్రిక ప్రకటన ద్వారా ఆనందం వ్యక్తం చేస్తూ తెలిపారు. ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా జరుగుతున్న జాతీయ సమ్మెకు తెలంగాణ ఎన్జీవోల సంఘంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి సిద్ధమవుతున్నామని ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తామని తెలియజేశారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నల్గొండ జనవరి 25/

జడ్.పి.హెచ్.ఎస్ కనగల్1992 –1997 ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. నెల గుంద రాసి శంకర్ కొండ కృష్ణ. నక్క యాదగిరి .పాలకూరి పెద్దలు. నక్కల దశరథ. చిత్రం శంకర్. అల్లంపల్లి శంకర్. చింతకుంట్ల శంకర్ . గంటకాపు రవి .పిట్టల రాజు . వల్కి రాంబాబు సమ్మేళ నిర్వహించడం ఆనందాలతో జరుపుకున్నారు.

# మేము ఉన్నామంటూ భరోసా..



లింగాల గణపురం మండలం.జనవరి 25 :-

జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నవాబుపేట గ్రామంలోని జహంగీర్ చిన్న కూతురు ఇటీవలే అనారోగ్యంతో తో బాధపడుతుండగా తనతోపాటు పదవ తరగతి (1998–1999) వ. కలిసి చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి మేము ఉన్నామంటూ భరోసా ఇచ్చి 32.000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఆర్థికంగానే కాకుండా ఎలాంటి సమస్య వచ్చిన స్నేహితుడి కోసం ముందు ఉంటామని వారు అన్నారు..

# అంబర్ పేటలో 8స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు తధ్యం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్





హైదరాబాద్, జనవరి 25:

వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అంబర్ పేట నియోజకవర్గం లోని 8 మున్సిపల్ డివిజన్లలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు తథ్యమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కాచిగూడ డివిజన్ ఇంచార్జ డాక్టర్ బద్దుల ఓంప్రకాష్ యాదవ్ అధ్యక్షతన ఆదివారం బర్కత్ పుర లోని తెలంగాణ యువతి మండలి హాలులో పార్టీ కాచిగూడ, బర్కత్ పుర, గోల్నాక డివిజన్ల కార్యకర్తల సమావేశం జరిగింది. ముందుగా పార్టీ జెండాను పార్టీ సీనియర్ నేత, టీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు బద్దుల రవీందర్ యాదవ్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంబర్ పేటలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, బీజేపీతోనే పోటీ ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ లేక్కలోకి రాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమవడంతో బస్తీల్లో, కాలనీల్లో ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తిట్టుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ డివిజన్ల రిజర్వేషన్ ప్రక్రీయ పూర్తయిన తర్వాతే పార్టీ అభ్యర్థుల విషయమై చర్చించుకుందామని, అప్పటి వరకు పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. పార్టీకి కార్యకర్తల బలమే కొండంత అండ అని అన్నారు. బూత్ స్థాయిలో పార్టీ కరెక్టుగా చేసుకుంటే గెలుపొందడం కష్టసాధ్యమేమి కాదని, ఆ దిశగా పార్టీ నేతలు పనిచేయాలని అన్నారు. ప్రతి బూత్ కు చెందిన ఓటర్ లిస్టులో 1000 ఓట్లు ఉంటే అందులో 750 మంది ఓటర్లు మాత్రమే స్థానికంగా ఉండి ఓటు వేసే అవకాశం ఉంటుందని, అందులో 50 మంది వరకు మాత్రమే ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారికి ఓటు వేస్తారని తెలిపారు. మిగతా 700 మంది ప్రజలకు ఏ పార్టీతో సంబంధం లేకుండా ఉంటారని, అలాంటి వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ వారికి అండగా ఉండాలని అప్పుడే గెలుపు సాధ్యమవుతుందన్నారు. ఇప్పటి వరకు ఎవరికి టికెట్ ఇస్తామని హామీ ఇవ్వలేదని, పార్టీ టికెట్ ఎవరికి ఇచ్చినా అందరూ కలిసి కట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని సూచించారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి పార్టీ కార్యకర్తలు నిరంతరం శ్రమించాలని అన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు అన్యాయం జరగనివ్వమని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నేతలు డాక్టర్ బద్దుల శిరీష ఓంప్రకాష్ యాదవ్, రవీందర్ యాదవ్, దాత్రిక్ నాగేందర్ బాజ్జీ, ఎర్ర భీష్మ దేవ్, బి. కృష్ణాగౌడ్, బుచ్చి రెడ్డి. బబ్బులు సింగ్, ఎస్.శాంతి, కాలేరు రామకృష్ణ, కాలేరు రాజు, కాలేరు భరత్, ఎస్.శ్రీశైలం, పెంట రమేష్, ఆర్.కె.బాబు, నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టెక్మాల్ లో ముగిసిన 198వ ఉర్సు ఉత్సవాలు



టేక్మాల్ జనవరి 25/


హజ్రత్ షాహీదల్లా ఖాద్రి 198 ఉర్సు ఉత్సవాలు ఈ రోజు ముగిసిన సందర్భంగా దర్గా పీఠాధిపతి హజ్రత్ సయ్యద్ అహ్మద్ నూరుల్లహ ఖాద్రి ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలియజేసినారు,టెక్మాల్ గ్రామవాసులు యువకులు మరియు అధికారులనందరిని ధన్యావాదాలు తెల్పారు, గ్రామ పౌరులు అందరు బాగుండాలని దేవుని తో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు,ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి, ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు యం ఏ సలీమ్ ఆధ్వర్యంలో దర్గా పీఠాధిపతి హజ్రత్ సయ్యద్ అహ్మద్ నూరుల్లహ ఖాద్రి కి, పీఠాధిపతి గా బాధ్యత చేపట్టి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా శాలువా పూలమాలతో సత్కరించారు మరియు మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కార్పొరేటర్ అహ్మద్ సర్ఫరాజ్ సిద్ధికి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఎం ఏ ముక్తార్, మూర్తుజ తౌసిక్, ఎం ఏ సుభాన్, మహమ్మద్ షౌకత్, మహమ్మద్ ఇక్బాల్,కిఫాయత్ అలీ ,తహాఫుజ్ అలీ, ఖలీద్ ,తస్లీం,ఎం ఏ బాసిత్ నిజామి,ఏం ఏ అజీజ్, ఎం డి షాకీర్ , సలాఉద్దీన్,సయీద్ పటేల్, రెహమాన్, గౌస్, వసీం, రహ్మత్, దస్తగీర్, సయీద్, ఫిరోజ్,వసీ, హాశం తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

**- తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి**

రంగారెడ్డి జనవరి 25/

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారు కాంగ్రెస్ పార్టీలోకి వస్తానంటే నేను వద్దన్నాను అంటూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆదివారం విలేకరులకు అందజేసిన ఒక ప్రకటనలో ఆయన మహేష్ కుమార్ గౌడ్ తీరుపై నిప్పులు చెరిగారు.?ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక, రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించలేక కాంగ్రెస్ ప్రభుత్వం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత నుండి దృష్టి మళ్లించడానికే ఇటువంటి అసత్య ప్రచారాలకు తెరలేపారని విమర్శించారు.తెలంగాణ జాగృతి త్వరలో రాజకీయ పార్టీగా అవతరించబోతున్న తరుణంలో, ఆ సంస్థకు వస్తున్న ప్రజాదరణను చూసి భయపడి మహేష్ కుమార్ గౌడ్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.?పార్టీని చక్కదిద్దుకోలేక, సొంత నాయకత్వాన్ని సమన్వయం చేయలేక సతమతమవుతున్న పీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను గమనించాలని హితవు పలికారు. బురద జల్లే రాజకీయాలు మానుకొని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని సూచించారు.?కాంగ్రెస్ ఉనికి కోసమే ఆరాటం: ప్రజల అభిమానాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ, తన ఉనికిని కాపాడుకోవడానికి లేనిపోని అబద్ధాలను ప్రచారం చేస్తోందని, ఇలాంటి చౌకబారు విమర్శలను తెలంగాణ ప్రజలు నమ్మరని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు.?తెలంగాణ జాగృతికి ఉన్న నైతిక బలాన్ని దెబ్బతీయాలని చూస్తే ఊరుకునేది లేదని, ఇకనైనా అర్థరహితమైన వ్యాఖ్యలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు.



# కెనడాపై 100 శాతం టారిఫ్‌లు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా ప్రధాని మార్క్ కార్నీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చైనాతో వాణిజ్య ఒప్పందం దిశగా ముందుకు వెళ్తే కెనడాపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానంగా కెనడా నుంచి అమెరికా దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 100 శాతం సుంకాలు విధిస్తామని స్పష్టం చేశారు. అదే సమయంలో కెనడాను చైనా సజీవంగా మింగేస్తుందని, ఆ దేశ జీవన విధానాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని ట్రంప్ మరోసారి వ్యాఖ్యానించారు.కెనడాను ప్రధాని మార్క్ కార్నీ ఒక 'డ్రాప్ ఆఫ్ పోర్ట్'గా (అదనపు సుంకాలను తప్పించుకునే కేంద్రం) భావిస్తే అది తప్పిదమే అవుతుందన్నారు.

# భారత గణతంత్రంపై కుతంత్రం !

భారత రాజ్యాంగం దేశాన్ని సార్వభౌమిక ప్రజాస్వామిక లౌకిక సామ్యవాద గణతంత్ర రాజ్యంగా ప్రకటించి ఇప్పటికి 75 ఏళ్లు దాటిపోయాయి. రాజ్యాంగాన్ని మనకు మనం సమర్పించుకున్నది 1950 జనవరి 26. మోనార్కీ అంటే రాచరికం. రిపబ్లిక్ అంటే గణతంత్రం. మోనో అంటే ఏకైక రాజు ఆయన కుటుంబం పాలన. రీ పబ్లిక్ అంటే ప్రజలకు సంబంధించిన అంశం. కనుక నిర్వచనంలోనే తేడా స్పష్టమవుతుంది. ఏ విధమైన వ్య త్యాసాలు పాటించకుండా ప్రజలందరూ కలసి నిర్ణయాలు తీసుకోవడం. దాని కోసం ప్రాతినిధ్య ఎన్నికల వ్యవస్థలు రాజ్యాంగ పరిధిలో పనిచేయడం, ఒక వేళ పాలకులు కాక మరెవరైనా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే న్యాయవ్యవస్థ ద్వారా చక్కదిద్దడం.ఇదో క్రమం. 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమలులోకి తీసుకురావడం స్పష్టమైన అవగాహనతో జరిగింది. 1930 జనవరి 26న పూర్ణస్వరాజ్ దినోత్సవం జరపాలని కాంగ్రెస్ జాతీయోద్యమకాలంలో ఇచ్చిన పిలుపును గుర్తు చేసుకోవడానికి ఈ తేదీని తీసుకున్నారు. కానీ కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్ పిలుపునివ్వడానికి రంగం సిద్ధం చేసింది కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భావం. 1920లో తాష్కెంట్‌లో భారత కమ్యూనిస్టుపార్టీకి అంకురార్పణ జరిగిన నాటి నుంచి సంపూర్ణ స్వరాజ్యం కోరుతూ వచ్చారు. 1921 అహ్మదాబాద్ కాంగ్రెస్ మహాసభలో వారే పూర్తి స్వాతంత్రం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు, మళ్లీ 1927లో మద్రాసు కాంగ్రెస్ మహాసభలో జవహర్‌లాల్ నెహ్రూ పైన చెప్పినట్టు పూర్ణస్వరాజ్ కోసం 1930 జనవరి 26న పతాకావిష్కరణలు చేయాలని తీర్మానం ప్రవేశపెట్టినపుడు బలపర్చిన ప్రతినిధి జోగ్లేకర్ కమ్యూనిస్టు నాయకుడే. 1947లో దేశానికి స్వాతంత్రం కూడా ఆ తేదీనే ప్రకటించవచ్చునని మొదట భావించారు. అయితే ఘోరమైన మతకలహాల కల్లోలం కారణంగా దాన్ని ముందుకు జరిపి ఆగష్టు 15నే ప్రకటించారు. 1948 జనవరి 26న ఈ విషయాలు సభల్లో చెప్పారు కూడా. 1948 జనవరి 30 న గాంధీజీని మతశక్తులు హత్య చేయడంతో ఆ భయాలు నిజమైనాయి. స్వాతంత్ర సాధన సమయం నుంచే దాన్ని దెబ్బతీసే శక్తులూ పొంచి వున్నాయన్నమాట.లిఖిత రూపంలో ప్రపంచంలో మరేదేశానికి లేనంత పెద్దది భారత రాజ్యాంగం. దానికోసం జరిగిన లోతైన చర్చలలో 36 లక్షల పదాలు వున్నాయని రికార్డులు చెబుతున్నాయి.3675 సవరణలను లేదా ప్రతిపాదనలలో 2473 వివరంగా చర్చించి నిర్ధారణలకు వచ్చారు. 395 అధికరణలు, 8 షెడ్యూళ్లలో వీటిని పొందుపర్చారు. ఆరోగ్యం అంత బాగాలేనప్పటికీ భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ దానికి తుదిరూపమివ్వడానికి అంకితమైనారని రాజ్యాంగ పరిషత్ చైర్మన్ తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ అభినందించారు. దాదాపు 300 మంది రాజ్యాంగ పరిషత్ సభ్యులు ఇంచుమించు మూడేళ్ల పాటు శ్రమించి తర్కించి దాన్ని జాతికి అందించారు. స్వాతంత్ర సమరయోధులు సమిష్టిగా చర్చించి భావి భారతానికి వేసిన పునాది చిత్రం రాజ్యాంగం. అయితే ఆ పోరాటంతో ఏ విధమైన సంబంధం లేని ఆరెస్సెస్ రాజ్యాంగంపైనా మొదటే దాడి చేసింది. రాజ్యాంగ నిర్మాతలు అమెరికా, బ్రిటన్, కెనడా, స్విట్జర్లాండ్ వంటి దేశాల రాజ్యాంగాలను కూలంకషంగా అధ్యయనం చేశారు. తొలి సామ్యవాద రాజ్యం సోవియట్ యూనియన్ కూడా వారి దృష్టిలో వుంది. వాటన్నిటినీ పరిశీలించి దేశ పరిస్థితులకు తగినట్టు బహుళత్వం వైవిధ్యం పౌరహక్కులతో ఆర్థిక సామాజిక సమానతాభావనతో రాజ్యాంగాన్ని రూపొందించడం ఆరెస్సెస్‌కు మింగుడు పడలేదు. రాచరికాలు వర్ణాశ్రమ ధర్మాలతో సనాతన భారతాన్ని రుద్దడమే వారి సిద్ధాంతం. రాజ్యాంగంలో భారతీయతే లేదని దాన్ని ఆమోదించిన రోజునే ఆరెస్సెస్ అధికార పత్రిక 'ఆర్గనైజర్' లో రాశారు.ఆగష్టు 15 స్వాతంత్ర దినోత్సవం, జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవం రెండే జాతీయ పర్వదినాలుగా జరుగుతూ వచ్చాయి. అయితే ప్రధాని మోడీ అధికారంలోకి రాగానే నవంబరు 26న రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్తు ఆమోదించిన రోజు అంటూ కొత్తగా రాజ్యాంగ దినోత్సవం మొదలుపెట్టారు. 2015లో అధికారికంగా తీసుకున్న ఈ నిర్ణయం జనవరి 26 రిపబ్లిక్ డే ప్రాధాన్యత తగ్గించేందుకే. రాజ్యాంగం 368వ అధికరణం పరిస్థితులకు తగినట్టు దాన్ని మార్చుకునే అధికారం ఇస్తున్నదని, రాజ్యాంగం మౌలిక స్వభావం సిద్ధాంతం కూడా తర్వాత కాలంలో సుప్రీంకోర్టు ఇచ్చిందే తప్ప అందులో లేదని బిజెపి కీలక నేతలే పేర్కొన్నారు. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వం, ఇటీవల మోడీ ప్రభుత్వం కూడా పార్లమెంటుతో నిమిత్తం లేకుండా రాజ్యాంగాన్ని తిరగతోడేందుకు కమిషన్లు నియమించి సిఫార్సులు విడుదల చేశారు. సవరణలు ఏం చేసినా అవి మరింత పటిష్టపరిచేవిగా వుండాలి గాని దెబ్బతీసేవిగా కాదు. ఏది ఎలాగైనా మార్చేయొచ్చనట్టయితే ఇక దేశాలకు రాజ్యాంగాల అవసరమే వుండదు. ఒక విధాన చట్రం ఆ పరిధిలోనే వ్యవహరించాలన్నది కీలకం. 368 అధికరణం ప్రకారం వయోజన ఓటింగుతో ఏర్పడే పార్లమెంటులో బలం వుంది గనక ఏది ఎలాగైనా తలకిందులు చేస్తామంటే చెల్లుబాటు కాదు, కాకూడదు. పార్లమెంటు అత్యున్నత చట్టసభ కావచ్చుగాని దానికి అధికారం సంక్రమించేది మాత్రం రాజ్యాంగం నుంచే. దానికి వ్యాఖ్యానం చెప్పవలసిన సుప్రీం కోర్టుకైనా రాజ్యాంగమే శిరోధార్యం. దేశ భద్రత, దేశ గౌరవం కాపాడుకుంటూ అభివృద్ధి చెందడానికే రాజ్యాంగాలు రూపొందించుకుంటాం, దేశమంటే మనుషులోరు అన్నట్టు దేశపౌరుల హక్కులు స్వేచ్ఛలూ సర్వతోముఖాభివృద్ధి అందులో కీలకం. ఈ రెంటికీ ఇప్పుడు ముప్పు వాటిల్లడం చూస్తున్నాం.అమెరికాకు మరోసారి ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత మోడీ సర్కారును భారతదేశాన్ని ఇష్టానుసారం మాట్లాడటం పరిపాటిగా మారింది. తానే యుద్ధాలు ఆపాననీ, మోడీ తనను సంతోషపెట్టాలని ఏదేదో మాట్లాడారు. వందల శాతం టారిఫ్‌లు విధించారు. రష్యా దగ్గర మనం చమురు కొనరాదని హుకుంలు జారీ చేశారు. తనకు నచ్చిన కమిటీలలో మనం చేరతామని ఏకపక్షంగా ప్రకటించారు. ఇంత జరుగుతున్నా కేంద్రం ఖచ్చితంగా విమర్శించడం జరగలేదు. మన మిత్ర దేశమైన వెనిజులా అధ్యక్షుడిని అపహరించుకుపోతే ఖండించలేదు. బ్రిక్స్ కూటమికి నాయకత్వ స్థానంలో వున్న భారతదేశం దాని సైనిక విన్యాసాలలో పాల్గొనకపోవడానికి అమెరికా ఒత్తిడే కారణం, గతంలో నిక్సన్‌తో ఇందిరాగాంధీ, కార్టర్‌తో మొరార్జీ దేశాయి వ్యవహరించిన తీరుకు పూర్తి భిన్నమైన ఈ ప్రవర్తన శాంతి కాముక దేశంగా మన గౌరవానికి భద్రతకూ కూడా హానికరంగా తయారైంది.ప్రజాస్వామిక అన్న పదానికి నిజమైన అర్థం ప్రజలు తమను తాము పాలించుకోవడం. కాని అంతర్జాతీయ కార్పొరేట్లు , ఐఎంఎఫ్ ప్రపంచ బ్యాంకు వలయంలో చిక్కిన దేశం తనవైన ఆర్థిక నిర్ణయాలు కూడా తీసుకోలేని దురవస్థలో పడిపోయింది. వాటిని దేశంలో విచ్చలవిడిగా అమలు చేయడం వల్ల ధన ప్రభావం పెరిగి కుబేరులే చట్టసభలలో నిండిపోవడం అనధికార సూత్రంగా మారింది. బిజెపికి 2014తో పోలిస్తే ఈ ఏడాది అయిదు రెట్లు అధికంగా కార్పొరేట్ విరాళాలు అందాయంటే వారి మాటే శాసనంగా సాగుతుందని తెలియడం లేదా? ఈ ప్రభావంతో ధనాఢ్యులే ప్రజా ప్రతినిధులు కావడం, లేదంటే డబ్బుబలంతో కొనుగోలు చేయడం ప్రజల తీర్పులను తారుమారు చేసింది. ఆర్థిక అంతరాలు అపారంగా పెరిగి ఒక్క శాతం సంపన్నుల చేతుల్లో 40 శాతం సంపదలు కేంద్రీకృతం అవుతుంటే దిగువనున్న యాభైశాతం మంది అంటే సగం మంది కేవలం 15శాతం ఆదాయంతో సరిపెట్టుకుంటున్నారు. రాజ్యాంగం చెప్పిన ఆర్థిక సమత వంటి సూత్రాలు అటకెక్కాయి..సామాజిక న్యాయం కూడా మన రాజ్యాంగ మూల సూత్రాల్లో ఒకటి. కానీ హిందూత్వ శక్తులు అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ ధర్మాలను మనుధర్మం ఆక్రమించింది. దళిత బలహీన వర్గాలు, మహిళలపై పీడన అణచివేత విపరీతమైనాయి. ఇక హిందూత్వ మతతత్వ రాజకీయాలతో ముస్లిం క్రైస్తవ తదితర మతాలకు చెందిన జనబాహుళ్యాన్ని రెండో శ్రేణి పౌరులుగా చూసే పోకడలు ఘర్షణలు దాడులు మామూలైనాయి.

# సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లకు 'పద్మశ్రీ'... మొత్తం 113 మంది 'పద్మశ్రీ

**- కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి పద్మ పురస్కారాల ప్రకటన**

**- వివిధ రంగాలకు చెందిన 113 మంది ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు**

**- తెలుగు రాష్ట్రాల నుంచి మురళీ మోహన్, దీపికా రెడ్డి, గద్దె రాజేంద్ర ప్రసాద్?లకు పురస్కారం**

**- మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, రామారెడ్డి మామిడిలకు గౌరవం క్రీడాకారులు రోహిత్ శర్మ, హర్మన్?ప్రీత్ కౌర్?లకు పద్మశ్రీ**





ప్రముఖ సినీ నటులు, నటకిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, సీనియర్ నటుడు, మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్?లకు ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారం లభించింది. కళారంగంలో వారు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం వారిని ఈ అత్యున్నత పౌర పురస్కారంతో గౌరవించింది. 2026 సంవత్సరానికి గాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ శనివారం రాత్రి పద్మ పురస్కారాల జాబితాను విడుదల చేసింది.ఈ ఏడాది మొత్తం 131 మందిని పద్మ అవార్డులు వరించాయి. ఇందులో 5 పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్?లతో పాటు, మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (కళలు), వెంపటి కుటుంబ శాస్త్రి (సాహిత్యం, విద్య)లకు పద్మశ్రీ లభించింది. తెలంగాణ నుంచి చంద్రమౌళి గడ్డమనుగు (సైన్స్ అండ్ ఇంజనీరింగ్), దీపికా రెడ్డి (కళలు), గూడూరు వెంకట్ రావు (వైద్యం) సహా పలువురు ఈ గౌరవాన్ని అందుకున్నారు.కళలు, సామాజిక సేవ, సైన్స్, వాణిజ్యం, వైద్యం, విద్య వంటి వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఏటా ఈ పురస్కారాలను అందజేస్తారు. ఈసారి అవార్డు గ్రహీతలలో 19 మంది మహిళలు, 6 మంది విదేశీ/ఎన్ఆర్ఐలు ఉండగా, 16 మందికి మరణానంతరం ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారాలను మార్చి లేదా ఏప్రిల్ నెలలో రాష్ట్రపతి భవన్?లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ప్రదానం చేస్తారు.

# ఫిబ్రవరి 3వ తేదీ నుండి...తెలంగాణ రాష్ట్ర బంజారాల 'శ్రీశ్రీశ్రీ సాతి భవాని' మహాజాతర

**- జాతరకు తరలిరానున్న యావత్? హిందూ సమాజం**

**- అన్ని అనుమతులతో జాతర నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు**

**- వారం రోజులపాటు ప్రత్యేక పూజలు, హోమాలు (భోగ్? బండారో)**

**- జాతరకు సహకరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు**

**- సేవాలాల్? మహారాజ్ జయంతికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి**

**- విలేకరుల సమావేశంలో బంజారా సంఘాల జేఏసీ వైస్? చైర్మన్? బానోత్? వీరూ నాయక్?**



కొత్తగూడెం: జనవరి 25/

బంజారాల ఆరాధ్య దైవాలు అయిన 'శ్రీశ్రీశ్రీ సాతి భవాని' అమ్మవార్ల మహాజాతర ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు వారం రోజులపాటు ఘనంగా నిర్వహించేందుకు బంజారా సంఘాల జేఏసీ చైర్మన్? డాక్టర్? శంకర్? నాయక్? పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నట్లు బంజారా సంఘాల జాయింట్? యాక్షన్? కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైస్? చైర్మన్? బానోత్? వీరూ నాయక్? తెలిపారు. ఈ మహాజాతరకు యావత్? హిందూ సమాజం తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం విద్యానగర్? కాలనీలోని జేఏసీ చైర్మన్? డాక్టర్? శంకర్? నాయక్? హాస్పిటల్? నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరూ నాయక్? మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల క్రాస్?రోడ్? కొత్తూరు గ్రామ సమీపంలో నిర్వహించతలపెట్టిన ఈ మహాజాతరకు ప్రభుత్వ శాఖల నుండి అనుమతి పొందడం జరిగిందని తెలిపారు. తొలుత ఈనెల 27వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు నిర్వహించతలపెట్టిన జాతర కొన్ని అనివార్య కారణాల వలన ఫిబ్రవరి 3వ తేదీకి వాయిదా పడిందని వివరించారు. మహాజాతరలో భాగంగా ఈనెల 28వ తేదీ నుండి ప్రత్యేక హోమాలు, శాంతి పూజలు (బోగ్? బండారో) జరుపనున్నామని పేర్కొన్నారు. ఈ మహాజాతరకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులను ఆహ్వానించనున్నట్లు చెప్పారు. బంజారాల ఆరాధ్య దైవాలు అయిన మేరేమా జగదంబ భవాని, జ్వాల్ప భవాని, హింగ్లా భవాని, తుల్జా భవాని, కేంకాలి భవాని, ధ్వాలంగళ్? భవాని, మత్రాల్? భవానిలకు వారం రోజులపాటు ప్రత్యేక పూజలు, భోగ్?బండారో నిర్వహించడం జరుగుతుందన్నారు. మహాజాతర సందర్భంగా భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని, ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చూసుకుంటామన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్? జితేష్? వి. పాటిల్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులను కలిసి జాతరకు అవసరమైన అనుమతులు కోరుతూ విన్నవించగా, వారు సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కొందరు కావాలని జాతర నిర్వహణపై అపోహలు సృష్టిస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మవద్దని కోరారు. బంజారా సంఘాల జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, సంఘటిత, అసంఘటిత రంగాల నాయకులు, కార్యకర్తలతోపాటు రాజకీయ నాయకుల అండదండలు, సహాయ సహకారాలతో ఈ మహాజాతరను విజయవంతం చేసేందుకు సాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. హిందూ సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించేందుకుగాను బంజారాలుగా తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తున్నామన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 15వ తేదీన జరగనున్న శ్రీశ్రీశ్రీ సంత్? సేవాలాల్? మహరాజ్? జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా సేవాలాల్? జయంతి నిర్వహణకుగాను ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ మహాజాతరకు హిందూ బంధువులు, బంజారాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జేఏసీ ప్రధాన కార్యదర్శులు ధరావత్? కాన్షిరామ్, గుగులోత్? కేశవ్, బానోత్? గణేష్? మహరాజ్, ట్రెజరర్? బానోత్? రమేష్, కో--కన్వీనర్? బానోత్? గోబ్రియానాయక్, బానోత్? మోహన్? నాయక్, మాళోత్? శివ నాయక్, మాళోత్? శంకర్, గుగులోత్? భద్రునాయక్, బానోత్? మంచ్యా నాయక్, లావుడ్య హన్మంతు నాయక్, భూక్య రాము, మహిళా విభాగం కో--కన్వీనర్లు భూక్య రుక్మిణి, భట్టు మంజుల, మాళోత్? గంసీ, హాలావత్? రుక్మిణి, జాటోత్? భరత్, ధరావత్? నర్సింహా, సోషల్? మీడియా వినోద్? నాయక్, వెంకట్?లు పాల్గొన్నారు.

# కెనడాపై 100 శాతం టారిఫ్‌లు... ట్రంప్ వార్నింగ్


**చైనాతో వాణిజ్య ఒప్పందం దిశగా ముందుకు వెళ్తే కెనడాపై కఠిన చర్యలు తప్పవన్న ట్రంప్**

**కెనడా నుంచి అమెరికా దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 100 శాతం సుంకాలు విధిస్తామని వెల్లడి**

**చైనా ఎలక్ట్రిక్ కార్లపై కెనడా విధించిన 100 శాతం సుంకాలను తగ్గించేందుకు అంగీకరించామన్న కార్నీ**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా ప్రధాని మార్క్ కార్నీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చైనాతో వాణిజ్య ఒప్పందం దిశగా ముందుకు వెళ్తే కెనడాపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానంగా కెనడా నుంచి అమెరికా దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 100 శాతం సుంకాలు విధిస్తామని స్పష్టం చేశారు. అదే సమయంలో కెనడాను చైనా సజీవంగా మింగేస్తుందని, ఆ దేశ జీవన విధానాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని ట్రంప్ మరోసారి వ్యాఖ్యానించారు.కెనడాను ప్రధాని మార్క్ కార్నీ ఒక 'డ్రాప్ ఆఫ్ పోర్ట్'గా (అదనపు సుంకాలను తప్పించుకునే కేంద్రం) భావిస్తే అది తప్పిదమే అవుతుందన్నారు. ఒకవేళ చైనాతో కెనడా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటే, కెనడా నుంచి అమెరికాకు వచ్చే దిగుమతులపై 100 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. చైనా కెనడాను మింగేయడమే కాకుండా, వ్యాపారాలను, సామాజిక నిర్మాణాన్ని, జీవన విధానాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని ట్రంప్ హెచ్చరించారు.ఇదిలా ఉండగా, చైనాతో కొత్త వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు కెనడా ప్రధాని కార్నీ ఇటీవల ప్రకటించారు. ఈ ఒప్పందం ద్వారా కెనడియన్ కార్మికులు, వ్యాపారులకు లాభం చేకూరుతుందని తెలిపారు. కెనడా ఆహార ఉత్పత్తులపై చైనా విధిస్తున్న తక్కువ సుంకాలకు ప్రతిగా, చైనా ఎలక్ట్రిక్ కార్లపై కెనడా విధించిన 100 శాతం సుంకాలను తగ్గించేందుకు అంగీకరించామని కార్నీ వెల్లడించారు.అదేవిధంగా అమెరికా ప్రతిపాదించిన గోల్డెన్ డోమ్ రక్షణ వ్యవస్థ ప్రాజెక్టును కెనడా తిరస్కరించడంపై కూడా ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# టైటిల్‌కు వేళాయె



విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఓ సినిమా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం 'వీడీ14' అనే వర్కింగ్ టైటిల్‌తో ప్రచారంలో ఉన్న ఈ ప్రాజెక్టు నుంచి మేకర్స్ తాజాగా క్రేజీ అప్డేట్ ఇచ్చారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఈ నెల 26న ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించనున్నట్టు వెల్లడించారు. ఈ సినిమా బ్రిటీష్ కాలం నేపథ్యం తో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది.1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యధార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా రూపొందుతున్న చిత్రమిది. విజయ్, రష్మిక 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' తర్వాత ఈ సినిమాలో మూడోసారి జం టగా కనిపించనుండటంతో దీనిపై మరింత క్రేజీ పెరిగింది. ఈ సినిమా ఫ్యాన్స్ ఆకలి తీరేలా ఉం టుందంటూ దర్శకుడు రాహుల్ ఇటీవల ఓ అభిమానికి సోషల్ మీడియా వేదికగా బదులివ్వడం అంచనాలు మరోస్థాయికి చేరాయి. ఈ చిత్రానికి అజయ్ -అతుల్ సంగీతం అందిస్తున్నారు.

# జాలి పడేదెవ్వడు మగాడి మీద..



భార్యాభర్తల తగువులు, గిల్లికజ్జాలు, సంసారం చుట్టూ అల్లే కథలు ఎప్పటికీ ప్రేక్షకులకు బోర్ కొట్టవు. ఇక ప్రస్తుత ట్రెండ్?కు తగ్గట్టుగా భార్యాభర్తల బంధాన్ని వివిధ కోణాల్లో టచ్ చేస్తూ తెరకెక్కిస్తున్న చిత్రం 'పురుషః'. వీరు వులవల దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీతో పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా పరిచయం కాబోతున్నాడు. కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్?పై బత్తుల కోటేశ్వరరావు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇందులో వెన్నెల కిషోర్, రాజీవ్ కనకాల, వీటీవీ గణేశ్, సప్తగిరి, పమ్మి సాయి, పవన్?కళ్యాణ్, కసిరెడ్డి రాజకుమార్, వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్, శ్రీసంధ్య, గబిరాక్, అనైరా గుప్తా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.తాజాగా ఈ చిత్రంలోని 'జాలి పడేదెవ్వడు.. మగాడి మీద జాలి పడేదెవ్వడు' అంటూ సాగే పాటను రిలీజ్ చేశారు. ఈ పాటను ఎంఎం కీరవాణి ఆలపించారు. శ్రవణ్ భరద్వాజ్ స్వరపర్చిన ఈ గీతానికి అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. సినిమా కథను వివరించేలా, కథనాన్ని అందరికీ ముందే చెప్పినట్టుగా ఉందీ పాట. ఎంతో ఫన్నీగా సాగిన ఈ లిరిక్స్ భార్యాభర్తల మధ్య బంధాన్ని వివరించాయి. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుపుకొంటున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సతీశ్ ముత్యాల; ఎడిటర్: కోటి; ఆర్ట్: రవిబాబు దొండపాటి.

# కుర్రాళ్ల మనసు దోచిన మానస వారణాసి..



తెలుగమ్మాయి, మాజీ మిస్ ఇండియా మానస వారణాసి 'దేవకీ నందన వాసుదేవ' అనే సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఇప్పుడు 'కపుల్ ఫ్రెండ్లీ' మూవీ వాలెంటైన్స్ డేకి ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతోంది. సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే ఈ బ్యూటీ.. లేటెస్టుగా తన ఫోటోలను ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. శారీలో మెరిసిపోతున్న మానస పిక్స్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి.తెలుగందం మానస వారణాసి గురించి పరిచయాలు అవసరం లేదు. ఫెమినా మిస్ ఇండియా 2020 అందాల కిరీటాన్ని అందుకున్న ఈ బ్యూటీ.. 2021లో జరిగిన మిస్ వరల్డ్ పోటీల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. 'దేవకీ నందన వాసుదేవ' అనే చిత్రంతో హీరోయిన్ గా సినీ రంగ ప్రవేశం చేసింది. సంతోష్ శోభన్ తో కలిసి ఆమె నటించిన 'కపుల్ ఫ్రెండ్లీ' మూవీ వాలెంటైన్స్ డే స్పెషల్ గా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా మానస వారణాసి తన ఇన్స్టాగ్రామ్ లో కెన్నీ ఫోటోలు పోస్ట్ చేసింది. శారీలో కుర్రాళ్ల మనసు దోచేస్తున్న ఈ పిక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి



# రెడ్ డ్రెస్‌లో అబ్బబ్బా అనిపిస్తోన్న ఈషా రెబ్బా..

తెలుగమ్మాయి ఈషా రెబ్బా 'ఓం శాంతి శాంతి శాంతిః' అనే సినిమాతో ప్రేక్షకులను పలకరించడానికి రెడీ అయింది. ఇందులో ఆమె తరుణ్ భాస్కర్ కి జోడీగా నటించింది. జనవరి 30న ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ప్రమోషన్స్ లో భాగంగా ఈషా తాజాగా ఓ ఫోటో షూట్ నిర్వహించింది. రెడ్ కలర్ డ్రెస్?లో దిగిన ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

## రెడ్ డ్రెస్‌లో అబ్బబ్బా అనిపిస్తోన్న ఈషా రెబ్బా.. 'ఓం శాంతి శాంతి శాంతిః' ఫోటోలు వైరల్..

# అనిల్ రావిపూడికి స్పోర్ట్ కారు గిఫ్ట్‌గా ఇచ్చిన చిరంజీవి..



మెగాస్టార్ చిరంజీవి తన చిత్ర దర్శకుడు అనిల్ రవిపూడికి ఓ విలువైన బహుమతి ఇచ్చి సర్?ప్రైజ్ చేశారు. ఇటీవల వీరిద్దరి కాంబినేషన్?లో వచ్చిన 'మన శంకరవర ప్రసాద్' (మీా+) సినిమా ఇండస్ట్రీ హిట్?గా నిలిచిన సందర్భంగా, అనిల్?కు చిరంజీవి సరికొత్త రేంజ్ రోవర్ స్పోర్ట్ కారును బహూకరించారు.సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. ప్రపంచవ్యాప్తంగా రూ.292 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి, తెలుగు సినీ పరిశ్రమలో ఆల్-టైమ్ బ్లాక్?బస్టర్?గా, చిరంజీవి కెరీర్?లోనే అతిపెద్ద హిట్?గా నిలిచింది. ఈ భారీ విజయాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సెలబ్రేషన్ నైట్?లో చిరంజీవి ఈ సర్?ప్రైజ్ గిఫ్ట్?ను అనిల్ రవిపూడికి అందించారు.గతంలో అనిల్ రవిపూడి పుట్టినరోజు సందర్భంగా కూడా చిరంజీవి ఓ ఖరీదైన వాచ్?ను బహుమతిగా ఇచ్చిన విషయం తెలిసిందే.

# అకీరా నందన్‌పై డీప్‌ఫేక్ వీడియో.. నిందితుడి అరెస్ట్



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు అకీరా నందన్‌ను లక్ష్యంగా చేసుకుని ఏఐ (ూ×) టెక్నాలజీతో డీప్‌ఫేక్ వీడియో రూపొందించి, సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. కాకినాడ జిల్లా సర్పవరం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అకీరా పేరు, ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా ఉపయోగించి ఈ నకిలీ కంటెంట్‌ను సృష్టించినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.ఈ డీప్‌ఫేక్ వీడియోల కారణంగా తన వ్యక్తిగత గోప్యతకు, భద్రతకు ముప్పు ఏర్పడిందని పేర్కొంటూ అకీరా నందన్ ఇటీవల ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. తన పేరు, చిత్రాలు, వీడియోలను దుర్వినియోగం చేయకుండా సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. ఈ నేపథ్యంలోనే పోలీసులు వేగంగా స్పందించి నిందితుడిని అరెస్ట్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.